Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
3-11-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 358

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# బిజెపి రాష్ట్రాల్లో చీకట్లు..
# మా రాష్ట్రంలో వెలుగులు

## 11 నెలల్లోనే సంక్షమం, అభివృద్ధి పరుగులు



### 48 గంటల్లోనే రెండు వాగ్దానాలను నెరవేర్చాం

11 నెలల్లోనే దాదాపు 50వేల మంది యువతకు ఉద్యోగాలు

బిఆర్ఎస్ దుషపరిపాలనకు చరమగీతం పాడాం

పేదలకు ఆరోగ్యశ్రీని పది లక్షలకు పెంచాం

ప్రధాని మోడీ విమర్శలకు
ఎక్స్ వేదికగా రేవంత్ ఘాటు సమాధానం

**కాంగ్రెస్ హయాంలో చీకట్లను తరిమేసి వెలుగులు నింపామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ, తక్కువ ధరకే గ్యాస్ సిలిండర్ ఇలా తదితర అంశాలను వివరిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ మేరకు ప్రధాని మోడీ విమర్శలకు ఘాటు సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు.**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ హయాంలో చీకట్లను తరిమేసి వెలుగులు నింపామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ, తక్కువ ధరకే గ్యాస్ సిలిండర్ ఇలా తదితర అంశాలను వివరిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ మేరకు ప్రధాని మోడీ విమర్శలకు ఘాటు సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే రెండు వాగ్దానాలను నెరవేర్చామని.. 11 నెలల్లోనే దాదాపు 50వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించామని సీఎం రేవంత్ ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ప్రియమైన నరేంద్ర మోదీ జీ. నా రాష్ట్రం, నా ప్రభుత్వం గురించి మీరు చేసిన ప్రకటనలలో

2లో



## ప్రచారం కోసమే తెలంగాణ సిఎం మార్పు

సంక్రాంతి ముందు సర్పం ఎన్నికల నిర్వహణ

ఇందిరమ్మ ఇళ్ల కోసం అడుగులు వేస్తున్నాం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టీకరణ

2లో

## 25నుంచి పార్లమెంట్ సమావేశాలు


కీలక బిల్లులకు ఆమోదించే అవకాశం



## అద్భుతమైన స్కీములకు స్కాములుగా ముద్ర

తెల్లారితే బూట్ల చప్పళ్లతో తెల్లారుతున్న తెలంగాణ

ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై కెటిఆర్ విమర్శలు



2లో

## ప్రజాపాలన అంటే ప్రతిపక్షం గొంతు నొక్కడమా?

ప్రశ్నిస్తే కేసులు పెటట్ఇ బెదిరిస్తారా

శ్రీనివాస్ గౌడ్ తదితరులపై కేసులు దారుణం

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రజాపాలన అంటే ప్రజా సమస్యల పట్ల పోరాటం చేస్తున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా అని



## త్వరలో ఏపీకి భారీగా పెట్టుబడులు

మంత్రి నారా లోకేశ్ టూర్ సక్సెస్
వారం రోజులపాటు అమెరికాలో పర్యటించిన లోకేశ్



అమరావతి, నవంబర్ 2: రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన విజయవంతంగా ముగిసింది. గత వారం రోజులుగా అమెరికాలో మంత్రి పర్యటించారు. రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా లోకేష్ అమెరికా పర్యటన కొనసాగింది. వారం రోజుల పర్యటనలో 100కు పైగా దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో వరుసగా భేటీ అయ్యారు. పరిశ్రమదారుల్లో నమ్మకం కలిగించడంలో మంత్రి సక్సెస్ అయ్యారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు గల అనుకూలతలతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌ను ఆవిష్కరించారు.

2లో



## జగన్.. 'ఆంధ్రా ఎస్కోబార్'

ప్రజాస్వామ్యంతో మరీ ఇంత పరిహాసమా?

ఓ వ్యక్తి సుఖం, స్వార్థం కోసం ఇంత బరితెగింపా?

అధికారం అడ్డంపెట్టుకుని చేసే తప్పులకు

రుషికొండ ప్యాలెస్ ఓ కేస్ స్టడీ: బాబు

వైట్‌హౌసలోనూ ఇలాంటి కారిడార్ ఉండదు

జగన్ మనసు అర్థం కావడం లేదు

నిబంధనల బేఖాతరు.. పర్యావరణ విధ్వంసం

దేనికి వాడుకోవాలో నిర్ణయిస్తాం: సీఎం

విశాఖపట్నం: విశాఖలో రుషికొండ ప్యాలెసను చూస్తుంటే ప్రజాస్వామ్య దేశంలో నిబంధనలను ఇంతగా ఉల్లంఘించగలరా అని ఆశ్చర్యం, ఉద్వేగం కలుగుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారం అడ్డం పెట్టుకుని చేసిన విధ్వంసం, బరితెగింపుపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం ఆయన రుషికొండపై ప్యాలెసను సందర్శించారు. నాలుగు బ్లాక్‌లను నిశితంగా పరిశీలించారు. ప్యాలెస్ బ్లూప్రింట్‌తోపాటు వైశాల్యం, ఒక్కో బ్లాక్‌లో నిర్మాణాల ప్రత్యేకతలు, ఇంటీరియర్, ఫ్లోరింగ్, సీలింగ్ ఫ్యాన్లు, బాత్‌టబ్‌లు, ఇతర సౌకర్యాల గురించి

2లో



## నా సలహా ఖరీదు 100 కోట్లు!

పార్టీల నుంచి తీసుకునే ఫీజు ఇదీ

కొన్నిసార్లు ఇంతకంటే ఎక్కువే..

దీంతో రెండేళ్లు పార్టీ నడపగలను

నా వ్యూహాలతో 10 ప్రభుత్వాలు

సివిల్‌కోడ్‌పై ప్రజాభిప్రాయం ముఖ్యం

జన్ సురాజ్ పార్టీ కన్వీనర్ ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యలు

# జగన్.. 'ఆంధ్రా ఎస్కోబార్'

(మొదటి పేజీ తరువాయి)

ఏపీఐఐసీ వైస్ చైర్మన్ అభిషిత్ కిషోర్, పర్యాటక శాఖ కార్యదర్శి వినయ్‌చంద్.... చంద్రబాబుకు వివరించారు. విజయనగర బ్లాక్‌లోని విలాసవంతమైన బాత్‌రూమ్‌లు, మసాజ్‌రూమ్, మరుగుదొడ్డి కమోడ్‌లు, ఫ్యాన్‌లు, కళింగ బ్లాక్‌లోని విశాలమైన సమావేశ మందిరం, గజపతి, వేంగి బ్లాక్‌లలో విదేశాల నుంచి తెప్పించిన రాజరికం ఉట్టిపడేలా కనిపిస్తున్న ఫర్నిచర్, ఇంటీరియర్‌ను చూసి చంద్రబాబు ఆశ్చర్యం వ్యక్తంచేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "నాగరిక ప్రపంచంలో ఇలాంటి సంఘటనలు కూడా జరుగుతాయా అన్నట్టు రుషికొండ ప్యాలెసను నిర్మించారు. ఒక వ్యక్తి విలాసవంతమైన జీవితం, స్వార్థం కోసం ఇంతగా బరి తెగించాడా? అని మైండ్‌బ్లోయిం గ్ అయింది. అందుకే జగన్‌ను నేను 'ఆంధ్రా ఎస్కోబార్' అనేది." అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**రుషుల కొండపై ఎందుకింత విలాసం?**

"ఇంత విలాసవంతమైన భవనాలను ఎందుకు నిర్మించారో అర్థం కావడం లేదు. రుషులు తపస్సు చేసిన రుషికొండ అంటే భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ఒక మైలురాయి. అలాంటి రుషికొండకు గుండు కొట్టించారు. పర్యావరణ ప్రేమికులు కొందరు దీనిపై నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్‌కు,హైకోర్టుకు ఫిర్యాదు చేసినా, కేంద్రం జోక్యం చేసుకున్నాసరే కనిపించకుండా ప్రజాధనంతో నిర్మాణాలు చేసేశారు. రుషికొండను తవ్వేసి విలాసవంతమైన భవనాలను నిర్మిస్తున్నారని సోషల్ మీడియాలో ప్రచారం జరగడంతో నేను, పవన్‌కల్యాణ్ స్వయంగా చూసేందుకు యత్ని స్తే అడ్డుకున్నారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని అడ్డగోలుగా ఎలా వ్యవహరించారో చెప్పడానికి ఇదొక కేస్ స్టడీ. ఇప్పుడు ఈ భవనాల వినియోగంపై నిర్ణయం తీసుకునే అధికారం ప్రజలే మాకు అప్పగించడం ప్రజాస్వామ్యం ఎంత బలమైనదో చెప్పడానికి ఉదాహరణ. "రుషికొండ ప్యాలెసపై నాడు అన్నీ అబద్ధాలే ఆడారు. మొదట పర్యాటక ప్రాజెక్టులని చెప్పారు. ఆ తర్వాత ప్రధాని, రాష్ట్రపతి వంటివారు నగరానికి వస్తే విడిది కోసమని బుకాయించారు. చివరకు అసలు విషయం బయటపడింది. అస లు జగన్ మనస్సు ఏమిటో అర్థం కావడం లేదు. తాను రాజుని, రారాజుని, చక్రవర్తిని అనుకున్నాడో.. లేకపోతే శాశ్వతంగా అధికారంలో ఉండిపోతాననుకున్నాడో ఏమో, తెలియ డం లేదు. ప్యాలెస్



పనులను తవ్వితే చాలామంది అధికారులు పోరు" 'రాష్ట్రపతి భవన్, వైట్‌హౌసలో కూడా లేనివిధంగా కారిడార్ ఉంది. దొంగలకు ఇలాంటి ఇన్నోవేషన్ ఎలా వచ్చింది? ప్యాలెసలో పనిచేసే వారికోసం ఒక బ్లాక్ కట్టారు. 200 టన్నుల ఏసీలను ఏర్పాటు చేయడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి. గత ఐదేళ్లు అణగదొక్కేపాలన సాగింది. దీంతో పత్రికా రంగం కూడా నోరెత్తలేకపోయింది. మళ్లీ దుర్మార్గులు గెలిస్తే విశాఖలో సముద్రాన్ని కూడా మిగిల్చే పరిస్థితి ఉండదు. ప్రధాని, రాష్ట్రపతి విశాఖ వస్తే నేవీ గెస్ట్‌హౌసలో బస చేస్తారుగానీ, ఇలాంటిచోటకు ఎందుకు వస్తా రు?" "వైసీపీ నేతలు కొందరు ఇప్పుడు ఏవేవో అంశాలపై ప్రభుత్వ అభిప్రా యం అడుగుతున్నారు. ఆ పార్టీ నేతలకు ఏమాత్రం సిగ్గు, ప్రజలంటే భయం ఉంటే రుషికొండ ప్యాలెసపై సమాధానం చెప్పాలి. ఆ పార్టీ నాయకుడే కాదు.. అతన్ని వెనకేసుకొచ్చే నేతలు కూడా బాధ్యత వహించాలి. సంఘ విద్రోహశక్తులతో పోరాటం చేశా. ఇప్పుడు రాజకీయం ముసుగులో తప్పులు చేసిన వారిపై పోరాడుతున్నాను. ఇలాంటి వారిని భావితరాలు కూడా ఛీ కొట్టాలి"విశాఖలోని రుషికొండ ప్యాలెసను ఎలా ఉపయోగించాల నే దానిపై అందరి సూచనలు, సలహా లు తీసుకుని నిర్ణయం తీసుకుంటామ ని సీఎం చంద్రబాబు తెలిపారు. 'ప్రజాధనం అంటే బాధ్యత లేని, ప్రజలంటే లెక్కలేని, ప్రజాస్వామ్యమంటే భయంలేని పాలకులు కట్టిన నిర్మాణాలను మీడియా, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించాను.

# ప్రజాపాలన అంటే ప్రతిపక్షం గొంతు నొక్కడమా?

(మొదటి పేజీ తరువాయి)



సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కేసులు కొత్త కాదని, ఎన్ని బెదిరింపులకు పాల్పడినా, అక్రమ కేసులు పెట్టినా ప్రజల తరుపున ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. తమ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తోపాటు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడాన్ని హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. పేదల ఇండ్లు ఎందుకు కూలగొట్టారని ప్రశ్నించినందుకు కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం హేయమైన చర్య అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తనపై తన కుటుంబ సభ్యులతోపాటు పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టినంత మాత్రానా భయపడేది లేదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. హన్వాడ మండల కేంద్రంలో 60, 70 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టేందుకు జాబితాలు సిద్ధం చేసినట్టు తెలిసిందని ఏ ఒక్కరూ భయపడవద్దని మీకు అండగా మేమున్నామని భరోసా ఇచ్చారు. వరద భాస్కర్ ఇంటికి పోతే అతనిని పోలీస్ వాళ్లు కొట్టారని బాధపడితే అడుగుదామని పోతే సీఐ లేరంటే కింద కూర్చున్నాం.. దానికి కూడా కేసు నమోదు చేసారా అంటూ ప్రశ్నించారు. కూలగొట్టిన దివ్యాంగుల ఇండ్లను కట్టివ్వమని కోరినం అదికూడా తప్పా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. అప్పన్నపల్లి బ్రిడ్జి నిర్మాణం రెండేండ్లలో పూర్తి చేశాం, పేదలకు మెరుగైన వైద్యం అందించాలని పెద్ద దవాఖాన నిర్మాణం చేశాం. వీటిపై అసత్య ప్రచారాలతో ఎన్నికల్లో ఓడించారు. ఇప్పటికీ అదే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. పేదల పక్షాన అడుగుతున్న వారిపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమాల్లో అనేక కేసులు నమోదు చేసినా జంకలేదు. ఇప్పుడు మీరు పెట్టే కేసులకు బెదిరిపోతామా.. మీ బండారాన్ని బయటపెట్టేందుకు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అధికారులు, పోలీసులు కూడా గుర్తెరిగి ప్రవర్తించాలని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.

# 25నుంచి పార్లమెంట్ సమావేశాలు

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** పార్లమెంట్ శీతాకాల సమావేశాల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం సమాయత్తమవుతోంది. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకూ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలిసింది. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' ప్రతిపాదనపై ఈ శీతాకాల సమావేశాల్లో కీలకంగా చర్చించనున్నారు. వక్ఫ్ సవరణ బిల్లు 2024కు కూడా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోద ముద్ర పడే అవకాశం ఉంది. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' ప్రతిపాదన, వక్ఫ్ సవరణ బిల్లు.. ప్రధానంగా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ రెండు అంశాల చుట్టూనే వాడీవేడిగా సాగనున్నాయి. 'వన్ నేషన్ -వన్ ఎలక్షన్' ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఇప్పటికే ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదికను మంత్రివర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. జమిలి ఎన్నికల నిర్వహణ కోసం 18 రాజ్యాంగ సవరణలను ఈ హైలెవల్ కమిటీ సిఫార్సు చేసింది. కాగా, వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. పార్లమెంట్‌లో బిల్లును అడ్డుకుంటామని 15 విపక్ష పార్టీలు ఇప్పటికే హెచ్చరించాయి.దేశంలోని ఓటర్లు అందరూ లోక్ సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒకేసారి ఓటు హక్కును వినియోగించుకోవడం. కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రతినిధులను ఎన్నుకునేందుకు ఒకే సమయంలో కాకపోయినా... ఒకే ఏడాదిలో ప్రజలు ఓటేస్తారు.


# నా సలహా ఖరీదు 100 కోట్లు!

(మొదటి పేజీ తరువాయి)

పట్నా: ఎన్నికల వ్యూహకర్త, బిహార్‌లోని జన్ సురాజ్ పార్టీ కన్వీనర్ ప్రశాంత్ కిషోర్ తాను వసూలు చేసే ఫీజు ఎంతో వెల్లడించారు. దేశంలోని పలు రాజకీయ పార్టీలకు వ్యూహకర్తగా ఉన్న ప్రశాంత్ కిషోర్ వాటికి తానందిచిన సేవలకుగానూ తీసుకునే ఫీజు ఎంతో ప్రకటించారు. బిహార్ ఉప ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన ప్రశాంత్ కిషోర్... తన ఫీజుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయ పార్టీ నిర్వహణకు తనకు డబ్బులు ఎక్కడినుంచి వస్తున్నాయని అడుగుతున్నారని, తాను ఏదైనా పార్టీకి వ్యూహకర్తగా సేవలందిస్తే అందుకు ఫీజుగా రూ.100 కోట్లు, అంతకుమించి కూడా తీసుకుంటానని చెప్పారు. వివిధ రాష్ట్రాలలో పది ప్రభుత్వాలు తన వ్యూహాలతో నడుస్తున్నాయని ప్రశాంత్‌కిషోర్ చెప్పుకొచ్చారు. తాను ఒక ఎన్నికలకు వ్యూహకర్తగా పనిచేస్తే వచ్చే సొమ్ముతో రెండేళ్లు రాజకీయ పార్టీని నిర్వహించగలనని అన్నారు. ఒక పార్టీ నుంచి వంద కోట్లు, ఆపైన తీసుకునే తాను ఆర్థికంగా బలహీనంగా ఉన్నట్లా? అంటూ ప్రశాంత్ కిషోర్ ఎదురు ప్రశ్నించారు. 2014 లోక్‌సభ ఎన్నికలలో బీజేపీకి వ్యూహకర్తగా పనిచేయడం ద్వారా వెలుగులోకి వచ్చిన ప్రశాంత్ కిషోర్‌కు ఆ ఎన్నికలలో నరేంద్ర మోదీ విజయం సాధించడంతో తిరుగు లేకుండా పోయింది. ఆ తర్వాత 2015 ఎన్నికలలో బిహార్‌లో జేడీయూ-ఆర్జేడీ కూటమికి ప్రశాంత్ కిషోర్ పనిచేశారు. 2021లో పంజాబ్ ఎన్నికలలో కాంగ్రెసకు విజయాన్ని అందించడంలో ప్రశాంత్ కిషోర్ వ్యూహాలు పనిచేసాయు. 2019లో ఏపీలో వైసీపీకి సలహాదారుగా వచ్చిన ప్రశాంత్...ఆ ఎన్నికలలో జగన్ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. 2020లో ఢిల్లీలో ఆమ్‌ఆద్మీ పార్టీ ఘన విజయానికి, 2021లో పశ్చిమబెంగాల్‌లో టీఎంసీకి ప్రశాంత్ కిషోర్ కీలకంగా పనిచేశారు. కాగా, కామన్ సివిల్ కోడ్ విషయంలో ప్రజాభిప్రాయంతో పని లేకుండా ముందుకెళ్లాలనుకోవడం సరైంది కాదని ప్రశాంత్ కిషోర్ అన్నారు.

# అద్భుతమైన స్కీములకు స్కాములుగా ముద్ర

(మొదటి పేజీ తరువాయి)



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కేసీఆఆర్ ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన స్కీములను స్కాములని దుష్ప్రచారంరం చేసిన దుర్మార్గులు ఇకనైనా తీరు మార్చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హితవు పలికారు. గత పదేండ్లలో తెలంగాణలో వేల కోట్ల అభివృద్ధి జరిగిందని కేంద్రం ప్రకటించిన లెక్కలను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ చురకలంటించారు. కళ్లముందు ఆవిష్కృతమైన ఈ అద్భుతాలను చూసి ఇప్పటికైనా మారాలని సూచించారు. పంటల దిగుబడిలోనే కాదు, పశు సంపద లోనూ గత పదేండ్లు పండగేనని చెప్పారు. కులవృత్తులకూ కేసీఆర్ కొండంత అండగా నిలవడం వల్లే పశుసంపదలోనూ గణనీయ వృద్ధి సాధించని తెలిపారు. గ్రామీణ తెలంగాణలో ఉపాధి పెంచాలనే తపన, సంపద సృష్టిలో అందరినీ భాగస్వామ్యం చేయాలనే తాపత్రయం తమదని వెల్లడించారు. తెలంగాణలో ఉన్న డిమాండ్ తగ్గట్టుగా ఇక్కడే మాంసం, పౌల్ట్రీ ఉత్పత్తులు పెంచే ప్రయత్నం చేశామన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రతినిత్యం వచ్చే వందలాది లారీల దిగుబడికి గత పదేండ్లలో క్లళెంవేశాని చెప్పారు. ప్రతి ఆలోచన వెనక ఒక సుదీర్ఘ అధ్యయనం ఉందని, కేసిఆర్ లక్ష్యం ఆరోగ్య తెలంగాణ నిర్మాణమని స్పష్టం చేశారు. నేడు గొర్లు, చేప పిల్లల పంపిణీని నిలిపేసి కుల వృత్తులను రూపుమాపే కుట్రలు చేస్తున్న పాలకులారా కేంద్ర లెక్కలు చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ ఎక్స్ వేదికగా సూచించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయని కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామిక తెలంగాణలో మరోసారి ఎనుకటికాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెల్లవారే రోజులొచ్చాయని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హక్కులను అడిగితే బెదిరింపులకు పాల్పడుతారని, పోరాడితే సస్పెన్షన్లు చేస్తారని మండిపడ్డారు. ఇది నియంతృత్వ రాజ్యమని, ప్రభుత్వం నిర్బంధాన్ని నిర్మిస్తున్నదని చెప్పారు. పోరాటం తెలంగాణకు కొత్తకాదని, ఈ మట్టి పొత్తిళ్లలోనే పోరాటం ఉన్నదని తెలిపారు. ఆ సహజత్వాన్ని ఎత్తిపడుతూ నిర్బంధాన్ని ఎదురిస్తామని, ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్దరణకై పోరాడుతామని చెప్పారు. హైదరాబాద్‌లో 144 సెక్షన్ అమలులో ఉండగా, 13 జిల్లాల్లో అధికారికంగా, 20కిపైగా జిల్లాల్లో అనధికారికంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తున్నది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బిజెపి రాష్ట్రాల్లో చీకట్లు.. మా రాష్ట్రంలో వెలుగులు

(మొదటి పేజీ తరువాయి)



అనేక అపోహలు, అవాస్తవాలపై స్పష్టత ఇవ్వడానికి నేను సంతోషిస్తున్నాను. డిసెంబర్ 7 న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి రాష్ట్రంలో ఆనందం ఆశలు వెల్లువెత్తాయి. దశాబ్దం బీఆర్ఎస్ దుష్పరిపాలన పోయి ప్రజల్లో సంతోషం వెల్లివిరిసిందన్నారు. బాధ్యతలు స్వీకరించిన రెండు రోజుల్లోనే, తెలంగాణ ప్రభుత్వం మొదటి, రెండవ వాగ్దానాన్ని నెరవేర్చింది. అన్ని టీజీఎస్ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల ఆరోగ్య సంరక్షణ, ఆసుపత్రి కవరేజీని విడుదల చేసింది. గత 11 నెలల్లో తెలంగాణాలోని సోదరీమణులు, తల్లులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ప్రయాణించారు. రాష్ట్రవ్యాప్తంగా 101 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారు. ఒక సంవత్సరంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 3,433.36 కోట్లు ఖర్చు చేశాం. మా మొదటి సంవత్సరం పూర్తి కాకముందే, మేము రైతులకి భరోసా ఇస్తూ రైతు రుణమాఫీని అమలు చేశాం. 22 లక్షల 22 వేల మంది రైతులు ఇప్పుడు ఎలాంటి రుణం లేకుండా, రాజులా జీవిస్తున్నారు. రూ. 2,00,000 వరకు రైతుల రుణాలన్నీ మాఫీ చేయబడ్డాయి. 25 రోజుల్లో 18 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశాం' అని సీఎం చెప్పుకొచ్చారు. ఇళ్లకు 200 యూనిట్ల వరకు గృహ విద్యుత్ ఛార్జీ లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీంతో మహిళలు మమ్మల్ని ఆశీర్వదిస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఎక్కువగా ఉంటే, కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో కేవలం రూ.500 కే సిలిండర్ లభిస్తుండడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మా హయాంలో ఇప్పటివరకు 1.31 కోట్లకు పైగా గ్యాస్ సిలిండర్ రీఫిల్‌లు జరిగాయి. 42,90,246 మంది లబ్ధిపొంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యువత కోసం ఉద్యోగ నియామకాలను చేపట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించింది. అన్ని స్థాయిల పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహిస్తోంది. గ్రూప్ 1, 2, 3, 4 పరీక్షలను 11 నెలల కంటే తక్కువ సమయంలో నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వం 50,000 మంది అర్హులైన యువతకు ఉద్యోగాలు కల్పించింది. ఇది ఏ బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం చేయని రికార్డు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంగా పాఠశాల విద్యార్థులను విస్మరించింది. దశాబ్దం తర్వాత సంక్షేమ హాస్టళ్లలో పేద పిల్లలకు మెస్, కాస్మోటిక్ చార్జీలను 40 శాతానికి పైగా పెంచాం. గతంలో నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని శుభ్రం చేసి పునర్వైభవం తీసుకొస్తున్నాం. గత 10 ఏళ్లలో ఆక్రమణలకు గురై, ధ్వంసం చేసిన మా సరస్సులు, నాలాలు విలువైన నీటి వనరులను కూడా మేము పరిరక్షిస్తున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క అంగుళం సరస్సు కూడా ఆక్రమణకు గురికాలేదు. అలాగే మేము ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. మేము యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, జఎ స్పోర్ట్స్ యూనివర్శిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కోసం బాల్ రోలింగ్‌ను సెట్ చేశాం. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానంపై పవిత్రమైన నిబద్ధతతో ఉన్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు.గత 11 నెలల్లో మేము తెలంగాణలో చీకట్లను పారద్రోలి వెలుగులను నింపాం' అని రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్టు చేశారు.ప్రధాని మోదీ విమర్శలకు 'ఎక్స్' వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి సమాధానమిచ్చారు.

# త్వరలో ఏపీకి భారీగా పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

ఐదేళ్ల విధ్వంసక పాలనలో దెబ్బతిన్న బ్రాండ్ ఏపీని పునరుద్ధరించడమే లక్ష్యంగా లోకేష్ టూర్ సాగింది. మంత్రి లోకేష్ ప్రతిపాదనలపై పలు దిగ్గజ కంపెనీలు సానుకూల సంకేతాలు ఇచ్చాయి. లోకేష్ భేటీల నేపథ్యంలో జనవరిలో దావోస్‌లో జరిగే పెట్టుబడుల సదస్సులో పెద్ద ఎత్తున ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది. లోకేష్ పర్యటన విజయవంతంపై ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. అమెరికాలో లోకేష్ బిజీబిజీగా గడిపారు. దిగ్గజ కంపెనీలతో భేటీ అవుతూ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఇది మంచి అవకాశం అంటూ పారిశ్రామిక వేత్తలకు వివరించారు. ఈ క్రమంలో ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు దిగ్గజ కంపెనీలు ముందుకు వస్తున్నట్లు తెలుస్తోంది. కంపెనీలు వస్తే రాష్ట్రంలో చాలా మందికి ఉపాధి లభించే అవకాశం ఉంది. జగన్ హయాంలో ఎక్కడా కూడా పరిశ్రమలు పెట్టేందుకు ఎవరూ ముందుకు రాని పరిస్థితి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏపీ అభివృద్ధే లక్ష్యంగా దూసుకెళ్తోంది. అయితే జగన్ అమెరికా వెళ్లినా, ఢిల్లీకి వెళ్లినా స్వప్రయోజనాల కోసమే తప్ప రాష్ట్ర అభివృద్ధి గురించి ఆలోంచించిన పరిస్థితి లేదు. గత ఐదేళ్లలో పెట్టుబడుల ఊసే లేని నవ్యాంధ్రకు పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా ఏపీ మంత్రి లోకేష్ అమెరికా పర్యటన సాగింది. ప్రముఖ దిగ్గజ కంపెనీల అధిపతులతో విస్తృతంగా చర్చించారు. ఏపీలో ఏఏ రంగాలలో పెట్టుబడులకు అవకాశం ఉందో వివరించారు. ముఖ్యంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్ పునరుద్పాదక ఇంధనం, ఎలక్ట్రానిక్ కార్లు, రియల్‌ఎస్టేట్ రంగంలోని ప్రముఖులతో సంప్రదింపులు జరిపి అమరావతి మొదలుకుని ఉత్తరాంధ్ర, గోదావరి, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడే విధంగా ఆయా రంగాల్లో అవకాశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆయన పర్యటనలో సీఎంవో సంయుక్త కార్యదర్శి కార్తికేయ మిశ్రా కూడా పాల్గొన్నారు.



# బిసి రిజర్వేషన్లు ఖరారు చేశాకే ఎన్నికలు

## మాజీమంత్రి శ్రీనివాసగౌడ్ సూచన

హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ: బిసి రిజర్వేషన్లు ఖరారు అయ్యాకనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని మాజీమంత్రి శ్రీనివాస గౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్లపై చట్టం చేస్తే సహకరిస్తామన్నారు. చట్టం లేకుండా రిజర్వేషన్లు పెరగవని పేర్కొన్నారు. బిహార్, మహారాష్ట్రలో రిజర్వేషన్ల పెంపును కోర్టులు కొట్టేశాయని గుర్తుచేశారు. ప్లానింగ్ కమిషన్, బీసీ కమిషన్‌పై ప్రభుత్వం 2 జీవోలు మాత్రమే ఇచ్చిందని మాజీ మంత్రి, భారాస నేత శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'బీసీ కమిషన్ జిల్లాలకు పోతే ఎవరూ పట్టించుకోవడం లేదు. కమిషన్‌ను అవమానించిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. దాన్ని నెరవేర్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి. ఈ అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని శ్రీనివాస్‌గౌడ్ చెప్పారు.

# నిజామాబాద్ జిల్లాలో దట్టమైన పొగమంచు

## పలు జిల్లాల్లోనూ పొగమంచు ఆవరింపు

**నిజామాబాద్, (క్రైమ్ మిర్రర్):** నిజామాబాద్ జిల్లాలో దట్టమైన పొగమంచు ఆవరించింది. వేకువ జామున భారీగా పొగమంచు కురవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇందూరు పట్టణంలో కనుచూపుమేరలో పొగ మంచు నెలకొంది. ముందు వెళ్తున్న వాహనాలు కనిపించకపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. దీంతో వాహనదారులు లైట్లు వేసుకొని ముందుకు సాగారు. చలితో ప్రజలు వణికిపోయారు. అదేవిధంగా మంచిర్యాల జిల్లాలో కూడా పొగమంచు భారీగా గురిసింది. జిల్లాలోని జన్నారం, దండేపల్లి మండలాల్లో పొగమంచు అలముకున్నది. వికారాబాద్ జిల్లాలోనూ పొంగమంచు ఆవరించింది. శనివారం ఉదయం వికారాబాద్ జిల్లాలోని అనంతగిరి కొండల పరిసరాలను మంచు దుప్పటి కమ్మేసింది. పొగమంచు ప్రభావంతో పరిసరాలు స్పష్టంగా కన్పించని పరిస్థితి నెలకొంది. ఉదయం పూట జనం ఇళ్లనుంచి బయటకు రావడం లేదు. వికారాబాద్ జిల్లాలో పొగమంచు కమ్ముకుంది. ఉదయం ఏడున్నర గంటలైనా రోడ్డు కనిపించని పరిస్థితి నెలకొంది. రోడ్డు కనిపించకపోవడంతో వాహనదారుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లైట్లు వేసుకొని మరి ప్రయాణం చేయాల్సి వస్తోందని వాహనదారులు వాపోతున్నారు. అనంతగిరి కొండల్లో చూపరులను మంచు ఆకట్టుకుంటుంది. అనంతగిరి కొండల్లో అడవులు అరకు అందాలను తలపిస్తున్నాయని ప్రజలు అన్నారు.ఉదయం తొమ్మిదింటి వరకూ పొగమంచు కమ్ముకుంటోంది.



# యూనివర్సిటీలను బలోపేతం చేయండి

## స్వేచ్ఛగా పనిచేసి మంచి పేరు తీసుకురండి

## కొత్తగా నియమితులైన విసిలకు సిఎం రేవంత్ సూచన

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలను సమూలంగా ప్రక్షాళన చేసి.. దెబ్బతిన్న వ్యవస్థలను పునరుద్ధరించాలని కొత్త వైఎస్‌ఛాన్సలర్లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా యూనివర్సిటీలను బలోపేతం చేసి, విద్యార్థుల్లో భరోసా కల్పించాల్సి ఉందన్నారు. యూనివర్సిటీలపై నమ్మకం పెంచాల్సిన తోణ బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఇటీవల ఆయా యూనివర్సిటీలకు కొత్తగా నియమితులైన ఉపకులపతులంతా కలసి హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కొంతకాలంగా యూనివర్సిటీల పై నమ్మకం తగ్గుతోందని, మళ్లీ విశ్వాసం పెంచేలా పనిచేయాలన్నారు. వ్యవస్థల పునరుద్ధరణకు ఏం చేయాలో అధ్యయనం చేయాలని ఉపకులపతులకు సీఎం సూచించారు. యూనివర్సిటీల్లో ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర అధ్యయనం కోసం అవసరమైతే కన్సల్టెన్సీలను నియమించుకొని నివేదిక తయారు చేసుకోవాలని అన్నారు. ఒత్తిళ్ల ప్రభావంతో వీసీలను నియమించలేదని.. ప్రతిభ, సామాజిక సమీకరణలనే పరిగణనలోకి తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వీసీలు బాగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని.. తప్పులు చేస్తే ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మంచి పని చేయడానికి వైస్ ఛాన్సలర్లకి స్వేచ్ఛ.. ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. గతంలో వీసీలను విద్యార్థులు ఏళ్ల తరబడి గుర్తు పెట్టుకునే వారని.. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని సీఎం వ్యాఖ్యానించారు. విశ్వవిద్యాలయాల్లో డ్రగ్స్, గంజాయి విక్రయాలపై దృష్టి పెట్టాలని.. విద్యార్థులను గమనిస్తూ అవసరమైన వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి సూచించారు.

# ఆనాడు బిఆర్ఎస్ కూడా మూసీ ప్రణాళిక చేసింది

## ఇప్పుడేమో కాదని వదిస్తోంది: అసదుద్దీన్ ఓవైసీ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మూసీ ప్రక్షాళన కోసం ఆనాడు బిఆర్ఎస్ ప్రణాళికలు చేసి ఇవాళ్ల మాటమార్చి మాట్లాడడం దారుణమని, భారాస నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'మూసీ ప్రక్షాళన కోసం భారాస ప్రణాళికలు చేయలేదా? ఆ ప్రణాళిక వద్దని నేను చెప్పలేదా? అప్పటి విషయాలన్నీ ఇప్పుడు బయటపెట్టాలా? నేను నోరు విప్పితే భారాస వాళ్లు ఇబ్బంది పడతారని అన్నారు. ఇళ్లు కదల్చకుండా మూసీ ప్రక్షాళన చేస్తే స్వాగతిస్తాం. భారాస విధానాలు స్థిరంగా ఉండాలి. ఆ పార్టీకి జీహెచ్ఎంసీలో ఎక్కువ సీట్లు మా చలవే. ఎంఐఎం మద్దతుతోనే ఎక్కువ సీట్లు వచ్చాయి. 24 మందిని మార్చి ఉంటే భారాస మళ్లీ గెలిచేది. అప్పట్లో ఆ పార్టీ నేతలకు అహంకారం ఉండేది. ఎక్కువ మంది సంతానం ఉండాలని చంద్రబాబు, స్టాలిన్ అంటున్నారు. అదే విషయాన్ని నేను చెప్పి ఉంటే రాద్ధాంతం చేసేవారు. దక్షిణ భారత్‌లో జననాల రేటు తక్కువగా ఉందని చంద్రబాబు గుర్తించారు. జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాదికి నష్టం. అసెంబ్లీ, లోక్‌సభ స్థానాల సంఖ్య తగ్గుతుంది. బాగా పనిచేసిన రాష్ట్రాలను ప్రోత్సహించకుండా శిక్షిస్తే ఏం లాభమని అసదుద్దీన్ ప్రశ్నించారు.

# సాగర్‌లో పర్యాటక శోభ

## శ్రీశైలం వరకు లాంచీ ప్రారంభం



**నాగార్జునసాగర్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ప్రకృతి పర్యాటకులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం వరకు అద్భుత బోటు ప్రయాణాన్ని కార్తీక మాసం తొలిరోజు శనివారం పర్యాటకశాఖ ప్రారంభించింది. గత ఐదేళ్లుగా ప్లాన్ చేస్తున్నప్పటికీ నాగార్జునసాగర్ డ్యాం లో సరైన మట్టంలో నీటి లభ్యత లేకపోవడం, కరోనా మహమ్మారి తదితర కారణాలవల్ల వాయిదా పడుతూ వచ్చింది. ప్రస్తుత వర్షాకాల సీజన్లో విస్తృతస్థాయిలో వర్షాలు పడడం వల్ల కృష్ణానది తీరం వెంట, అటు శ్రీశైలం నుండి ఇటు నాగార్జునసాగర్ డ్యాం వరకు గరిష్ట మట్టంలో నీటి లభ్యత ఉండటం వల్ల రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం వరకు ఈ బోట్ ప్రయాణాన్ని ప్రారంభించింది. దాదాపు 120 కిలోమీటర్ల దూరం ఉండే ఈ లాంచ్ ప్రయాణానికి మొట్టమొదటి రోజున తెలంగాణ రాష్ట్రం తో పాటు పరిసర రాష్ట్రాల నుండి కూడా పెద్ద ఎత్తున పర్యాటకులు వచ్చారు. నాగార్జున సాగర్ నుంచి నందికొండ మీదుగా ఏలేశ్వరం, సలేశ్వరం, తూర్పు కనుమలు, నల్లమల అటవీ ప్రాంత అందాలను వీక్షించేలా లాంచీ ప్రయాణానికి పర్యాటక శాఖ శ్రీకారం చుట్టింది. మరొక మార్గంలో నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ సేవలను కూడా పర్యాటకాభివృద్ధి సంస్థ అందుబాటులోకి తీసుకొచ్చింది. కొల్లాపూర్ మండలం సోమశిల తీరంలో 120 మంది ప్రయాణించేలా ఏసీ లాంచీని అధికారులు ప్రారంభించారు. అక్కణ్నుంచి శ్రీశైలం వరకు 120 కిలోమీటర్ల మేర 7 గంటలపాటు ఈ ప్రయాణం ఉంటుంది. లాంచీ ప్రయాణానికి పెద్దలకు రూ.2 వేలు, పిల్లలకు రూ.1,600గా టికెట్ ధరలు నిర్ణయించారు. నాగార్జునసాగర్ డ్యాంలో నీటి మట్టం 575 అడుగులు ఉన్నంత వరకు, ప్రయాణికుల రద్దీని బట్టి శ్రీశైలానికి లాంచీలు నడపనున్నట్లు పర్యాటకాభివృద్ధి సంస్థ తెలిపింది. శ్రీశైలంలో రూమ్, ట్రాన్స్ పోర్ట్ వంటికి ఎవరికి వారే భరించాల్సి ఉంటుంది.

# నీ కుర్చీకే దిక్కు లేదు

## మా గురించి వ్యాఖ్యలా

## ఏలేటి వ్యాఖ్యలపై పిసిసి చీఫ్ మండిపాటు

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** బిజెపి కార్యాలయంలో ఏలేటి మహేశ్వర రెడ్డికే కుర్చీ లేదని, ఆయన ముందు తన కుర్చీ గురించి చూసుకోవాలని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. కాంగ్రెస్‌లో ఏదో జరిగిపోతుందని అంటూ చేసే వ్యాఖ్యలతో ప్రచారం రాదని గుర్తించాలని అన్నారు. అసలు మహేశ్వర్ రెడ్డికి కాంగ్రెస్ విషయాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని మార్చి ఆయన స్థానంలో మరొకరికి సీఎం బాధ్యతలు అప్పగిస్తారంటూ బీజేపీ పక్షనేత మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. బీజేపీ కార్యాలయంలో మహేశ్వర్ రెడ్డికి కుర్చీనే లేదన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటెందన్నారు. ప్రస్తుతం సీఎం ఉండగా కొత్త సీఎం అనే ప్రస్తావన ఎందుకు వస్తుందన్నారు. ఈ నెల 6 లేదా 7 వ తేదిన కుల గణనపై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల హామీలపై మాట్లాడిన విషయాలను కొందరు వక్రీకరిస్తున్నారని అన్నారు. ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. దేశంలో ఎవరు ఎంత జనాభా ఉంటే అంతే ఫలాలు అందాలని రాహుల్ గాంధీ భావించారని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు. కుల గణన పై ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతోందని తెలిపారు. కుల గణనపై కుల సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, మేధావుల తో రాహుల్ గాంధీ సమావేశం అవుతారని తెలిపారు. ఈ నెల 5 వ తేదిన బోయిన్ పల్లి ఐడియాలజీ సెంటర్



లో సాయంత్రం 4 గంటలకు రాహుల్ గాంధీ కుల, విద్యార్థి సంఘాల నాయకుల సమావేశం అవుతారని వెల్లడించారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సర్వే లో పాల్గొనాలని టీపీసీసీ చీఫ్ కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ఉండగా మళ్ళీ కొత్త సీఎం ప్రస్తావన ఎందుకు వస్తుందన్నారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డికి బీజేపీలో కనీస గౌరవం లేదని, బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయనకు సీటు కూడా లేదన్నారు. కేంద్రంలో బీజేపీ ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదన్నారు. టీపీసీసీ ఆధ్వర్యంలో ఈనెల 6 లేదా 7వ తేదీన అఖిల పక్ష సమావేశం ఏర్పాటుచేసి కుల గణనతో పాటు అనేక అంశాలపై అన్ని పార్టీల అభిప్రాయాలను తీసుకుంటామన్నారు.

# సిఎం రేవంత్ కుర్చీ గురించి కాదు..

## మీ పార్టీలో విభేదాలు పరిష్కరించుకోండి

## ఏలేటికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన ఎంపి మల్లు రవి



**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** ఈ ఐదేళ్లు..మరో పదేళ్లు సిఎంగా రేవంత్ రెడ్డి ఉంటారని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి స్పష్టం చేశారు. కొందరు తమ ప్రచారం కోసం లేనిపోని ప్రకటనలు చేస్తున్నారని భాజపా శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈసారి మాత్రమే కాదు.. మరో పదేళ్లపాటు సీఎంగా కొనసాగుతారని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై మహేశ్వర్ రెడ్డి మాట్లాడిన తీరు అతని రాజకీయ అజ్ఞానానికి పరాకాష్ఠ అని పేర్కొన్నారు. మహేశ్వర్ రెడ్డికి భాజపాలో పని ఏమీ లేక పగటి కలలు కంటూ ప్రభుత్వంపై వ్యాఖ్యలు చేస్తున్నారంటూ.. మల్లు రవి ఓ ప్రకటనను విడుదల చేశారు. భాజపాలో రోజురోజుకూ ముదిరిపోతున్న విభేదాలు, వర్గపోరు నుంచి అందరి దృష్టిని మరల్చేందుకు ఇలాంటి జాతకాలు చెబుతున్నారని దుయ్యబట్టారు.

# రాష్ట్రంలో క్రమంగా పెరుగుతున్న చలి

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో క్రమంగా చలి ప్రభావం మొదలైంది. దీపావళికే తీవ్ర చలి ఉండాల్సి ఉండగా కొంత ఆలస్యంగా పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతున్నాయి. ఇలా చలి తీవ్రతను పెంచుతున్నాయి. చలి ప్రభావంతో జనం గజగజ వణుకుతున్నారు. ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతుండటంతో చలి తీవ్రత పెరుగుదలకు కారణమైంది. సాయంత్రం ఆరు గంటలు అయ్యిందంటే ప్రజలు చలికి ఇళ్ల తలుపులు మూసుకుంటున్నారు. మళ్లీ ఉదయం ఎనిమిది గంటలు అయితేగానీ తలుపులు తీయడం లేదు. అప్పటి వరకు రోడ్లు కూడా నిర్మానుష్యంగా మారుతున్నాయి. చలి తీవ్రతకు చిన్నపిల్లలు, వృద్ధులు, బస్టాండ్లు, రహదారులపై యాచకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెల్లవారుజామున వాకింగ్‌కు వెళ్లే జనం, పాల వ్యాపారులు, పేపర్ బాయ్స్, మునిసిపల్ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. వివిధ పనులు, అవసరాల రీత్యా తెల్లవారుజామున ద్విచక్ర వాహనాలపై తిరిగేవారు అవస్థలు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చలిమంటలు కాచుకుంటున్నారు. సంక్రాంతి, శివరాత్రి ముగిసేవరకు చలి తీవ్రత తీవ్రంగా ఉండనుంది.

# ప్రైవేట్ పాఠశాలలో బాలుడు అనుమానాస్పద మృతి

**సంగారెడ్డి,(క్రైమ్ మిర్రర్):** జహీరాబాద్‌లోని ప్రైవేట్ పాఠశాలలో ఓ బాలుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పాఠశాల వసతి గృహంలో బాలుడి (12) మృతదేహాన్ని గుర్తించారు. అతడి తల, పెదవులు, కనుబొమ్మలపై గాయాలున్నాయి. హాస్టల్‌లోని మంచంపై నుంచి పడి మృతి చెందాడని పాఠశాల యాజమాన్యం చెబుతోంది. జహీరాబాద్ ఏరియా ఆస్పత్రికి మృతదేహాన్ని తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విద్యార్థి మృతిపై తల్లిదండ్రులు, బంధువులు ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనల్లో విద్యార్థి సంఘాలు కూడా పాల్గొన్నాయి.

# స్కూల్‌పై తెగిపడ్డ హైటెన్షన్ వైర్లు

## ఆందోళనకు దిగిన స్థానికులు

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** ఖైరతాబాద్‌లోని శ్రీనగర్ కాలనీ సబ్ స్టేషన్ ముందు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఎల్లారెడ్డిగూడెంలో హై టెన్షన్ కరెంటు వైర్లు ప్రభుత్వ స్కూల్‌పై తెగిపడ్డాయి. వైర్లు పడిన స్థలంలో విద్యార్థులు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో జనవాసాల మధ్య నుంచి 34 కెవి హై టెన్షన్ లైన్ తొలగించాలని స్థానికులు ధర్నాకు దిగారు. శ్రీనగర్ కాలనీ సబ్ స్టేషన్ ముందు స్థానికులు ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులు భారీగా మోహరించారు. సోమాజిగూడ కాంగ్రెస్ కార్పొరేటర్ స్థానికులతో కలిసి ఆందోళనకు దిగారు.

**అ**మెరికా అధ్యక్ష ఎన్నికలు తారాస్థాయికి చేరుకున్నాయి. మరి కొద్ద ఇరోజుల్లో ఎన్నిక జరుగనున్న నేపథ్యంలో ప్రధాన అభ్యర్థులు ట్రంప్, కమలా హారిస్ ప్రచారం ఉధృతం చేశారు. తాజాగా దేశ ఆర్థిక విధానాలపై ప్రకటనలు చేస్తున్నారు. విదేవాంగ విధానంపైనా మాట్లాడు తున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తాను విజయం సాధించి అధికారంలోకి వస్తే దేశంలో సరికొత్త ఆర్థిక అద్భుతాన్ని సృష్టిస్తానని రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అన్నారు. మిచిగాన్‌లోని డెట్రాయిట్‌లో జరిగిన ప్రచార ర్యాలీలో ఆయన మాట్లాడుతూ డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ ఆర్థిక విధానాల్లో పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. ఆమె విఫల ఆర్థిక అజెండా కారణంగా ఇటీవలే ప్రైవేటురంగంలో 30 వేల ఉద్యోగాలు తుడిచిపెట్టుకుపోయాయన్నారు. తయారీరంగంలోనూ దాదాపు 50వేల ఉద్యోగాలు కోల్పోయామని పేర్కొన్నారు. హారిస్ అధికారంలోకి వస్తే ఆర్థికవ్యవస్థ విపత్తులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. 'హారిస్ విధానాలు దేశాన్ని నాశనం చేసేలా ఉన్నాయి. వాటివల్ల అమెరికన్ కార్మికులు మునిగిపోతున్నారు. ఆమె ఒక రాడికల్ లెఫ్ట్ మార్క్సిస్ట్, ఎఅఇని రద్దు చేస్తానని, మీా తుపాకులు జప్తు చేస్తానని ప్రతిజ్ఞ చేసింది. కాని నేను మాత్రం దేశంలో ఉన్న ద్రవ్యోల్బణాన్ని అంతం చేస్తానని, పన్నులు తగ్గిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వేలకొద్దీ కర్మాగారాలను అభివృద్ధి చేస్తాను. నా

# తారాస్థాయికి అమెరికా అధ్యక్ష ఎన్నికలు

### జాతీయ అందర్జాతీయ పరిణామాలపై ప్రకటనలు

### పోటాపోటీగా విమర్శలతో పదునెక్కుతున్న ప్రచారం

పాలనలో హింసాత్మక నేరాలు జరగకుండా అణచివేస్తాను' అని పేర్కొన్నారు. దేశ సమస్యలే కాకుండా ప్రపంచదేశాల పరిస్థితులను నిరంతరం గమనిస్తుంటానని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను నివారించడానికి, రష్యా- ఉక్రెయిన్‌కు మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నిస్తానన్నారు. మూడో ప్రపంచయుద్ధం రాకుండా నిరోధిస్తానని హామీ ఇచ్చారు. అమెరికా సైన్యాన్ని బలోపేతం చేయడానికి, ఆధునికీకరించడానికి తగిన చర్యలు తీసుకుంటామని ట్రంప్ అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద క్షిపణి రక్షణ కవచాన్ని నిర్మిస్తామన్నారు. పిల్లలు, యువతకు దేశాన్ని, మన చరిత్రను, జెండాను గౌరవించడం నేర్పిస్తానన్నారు. జెండాను అగౌరవపరిచినవారికి ఒక ఏడాది జైలు శిక్ష విధిస్తానని పేర్కొన్నారు. దేశ పౌరుల మతపరమైన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని పునరుద్ధరిస్తానన్నారు. దేశ సరిహద్దులను కాపాడుకుంటూ అక్రమ వలసలను నివారిస్తామని ట్రంప్ అన్నారు. ఇకపోతే ట్రంప్ విధానాలను కమలా ఎండగుడుతున్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా ప్రజల్లో విద్వేషాలు రేకెత్తిస్తున్నారని డెమోక్రాటిక్ అభ్యర్థి కమలాహారిస్ అన్నారు. అమెరికాకు ట్రంప్ కంటే మెరుగైన అధ్యక్షుడు అవసరమని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇక్కడి ప్రజల పాత్ర, బాధ్యతలను అర్థం చేసుకొనే వ్యక్తి వారికి కావాలని, ప్రపంచానికే ఆదర్శంగా కనిపించే నాయకుడు అమెరికా అధ్యక్షుడిగా ఉండాలని ఆమె పేర్కొన్నారు. కానీ ట్రంప్ అమెరికన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కాకుండా తన రాజకీయ ప్రత్యర్థులపై ప్రతీకారం తీర్చుకోవడంపై దృష్టిపెడతారని హారిస్ అన్నారు.

# ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కార్తీక శోభ

### శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు

### నదీస్నానాలకు ప్రాధాన్యం



హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ): ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కార్తీక శోభ సంతరించుకుంది. శనివారం నుంచి కార్తీక ప్రవేశంతో శైవాలయాలు కిటకిటలాడాయి. అలాగే నదీతీరాలు, సముద్ర తీరాల్లో పవిత్ర స్నానాలకు ప్రజలు చేరుకున్నారు. నదీతీర శైవ క్షేత్రాలు కార్తికమాసం శోభను సంతరించుకున్నాయి. కార్తికమాసం తొలిరోజు కావడంతో శనివారం తెల్లవారుజాము నుంచి మహిళలు, భక్తులు ఆలయాలకు పోటెత్తారు. మహాశివునికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ముక్కంటి సన్నిధిలో దీపాలు వెలిగిస్తున్నారు. భద్రాచలంలో పవిత్ర గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు.. కార్తిక దీపాలు వదులుతున్నారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. వేములవాడలోని రాజరాజేశ్వరస్వామి వారి ఆలయంలో కార్తిక వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. స్వామివారి కల్యాణ మండపంలో కార్తిక పురాణ ప్రవచనం గావిస్తున్నారు. రాజన్న దర్శనానికి భక్తులు బారులు తీరారు. సాయంత్రం సామూహిక కార్తిక దీపోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. గోదావరి, కృష్ణా తీరంలోని శైవాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. వేకువజామునే స్వామివారిని దర్శించుకున్న భక్తులు, కార్తిక దీపాలు వెలిగించారు. కాగా, కార్తికమాసం సందర్భంగా భక్తుల కోసం పంచారామాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతున్నది. వివిధ డిపోల నుంచి అన్నవరం, కాళేశ్వరం, శ్రీశైలం, అరుణాచలం, వేములవాడతోపాటు ప్రసిద్ధ శివాలయాలకు ప్రత్యేక సర్వీసులు ఏర్పాటుచేసింది. శ్రీశైలం, శ్రీకాళహస్తి, అన్నవరం, పట్టిసీమ, ద్రాక్షారామం, సామర్లకోట తదితర క్షేత్రాల్లో భక్తులు ఉదయం నుంచే దర్శనాలకు వచ్చారు.

# సర్వేలో సమగ్రత లోపించరాదు!




**ఓ** దశాబ్దం క్రితం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ తరవాత...కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక సమగ్ర సర్వే అనేది ఒకటి చేపట్టారు. అప్పుడు ప్రజలకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించారు. ఇప్పుడు మరోమారు కులగణన చేపట్టబోతున్నారు. ఆనాటి సర్వే వివరాలు ఏమయ్యాయో అని నేటి ప్రభుత్వం చెబుతోంది. సర్వే వివరాలను కూడా ఏం చేశారో నాటి కెసిఆర్ సర్కార్ లోని అధికారులు కూడా చెప్పడం లేదు. ప్రభుత్వం అంటే ఇది కాంగ్రెస్, కెసిఆర్ వ్యవహారం కాదు. ఇది ప్రజలకు సంబంధించిన వ్యవహారం . ఆనాడు సర్వేలో పాల్గొన్న అధికారులు ఉన్నారు. ఆ వివరాలు ఏమయ్యాయో నిలదీయాలి. అలాగే సర్వ ఏ వివరాలను పబ్లిక్ డాక్యుమెంట్ చేయాలి. కంప్యూటర్‌లో నిక్షిప్తం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలి. ప్రభుత్వాలు తమ ఇష్టానుసారంగా కార్యక్రమాలు చేపట్టడం, దాచి పెట్టడం సరికాదు. రోజు ట్విట్టర్ లేదా, మీడియా ముందు అనేక విషయాలు పంచుకుంటున్న కెటిఆర్, హరీష్ రావులు, వారి అనుచరగణం ఆనాటి సర్వే వివరాలను వెల్లడించాలి. ఎక్కడ ఏం చేశారో చెప్పాలి. ఇది ప్రజల డిమాండ్‌గా గుర్తించాలి. ఎందుకంటే ప్రభుత్వం బిసి కులగణనతో మంత్రులు,ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పోటీ చేసిన అభ్యర్థులు,టిపిసిసి ఆఫీస్ బేరర్లు, కార్పొరేషన్ చైర్మన్‌లు, వ్యవసాయ మార్కెట్, దేవాలయ, గ్రంథాలయ కమిటీలు, సీనియర్ నాయకులు కూడా సర్వేలో పాల్గొని పథకాల పేర్లు, రాజకీయ నేపథ్యం, వలస వివరాలను సేకరిస్తారు. ఇందులో ఇంకా ఏమైనా వివరాలు అవసరమో గుర్తించాలి. ఈ గణన తెలంగాణ అభివృద్ధికి కేంద్రంగా కావాలి. ప్రభుత్వానికి ఓ సమగ్రమైన

మారోమారు జనంలోకి వెళుతున్న వేళ గతంలో చేపట్టిన సర్వే వివరాలను వెల్లడించాలి. ఇదేమీ రహస్య డాక్యుమెంట్ కాదని గుర్తించాలి. అలాగే ఇది తమ వ్యక్తిగతం అనుకోవడానికి కూడా లేదు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈనెల 6వ తేదీ నుంచి ఇంటింటికి సమగ్ర సర్వే కు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధపడింది. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులాల సర్వే ఆధారంగా కులగణనను చేపట్టనుంది. ఈ నేపథ్యంలోనే దీనికోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేస్తోంది. అందులో భాగంగా ఇప్పటికే బిసి కమిషన్, పిసిసి ఎవరి స్థాయిలో వారు సమావేశాలు నిర్వహిస్తున్నారు. పనిలో పనిగా సర్వేలో అన్న వివరాఉల రాబట్టాలి. కులాలతో పాటు,ప్రజల ఆర్థిక స్థితిగతులు, నిరుద్యోగులు సంఖ్య, అక్షరాస్యుల సంఖ్య, రేషన్ కార్డుల వివరాలు ఇలా మొత్తం వివరాలు సేకరించాలి. దీంతో ప్రజలకు ఏ పథకం అందాలో..అందకూడదో కూడా తెలుసుకునే అవకాశం వస్తుంది. ప్రజల సొమ్ముతో అనేక పథకాలు ప్రవేశ పెట్టిన ప్రభుత్వం..అవి సక్రమంగా పేదలకు అందుతున్నాయో లేదో కూడా తెలుసుకోవాలి. దుబారా అవుతుంటే గుర్తించాలి. ఇందిరమ్మ ఇళ్లు ఇసతామంటున్న క్రమంలో ఇళ్లు లేని వారి ఆర్థిక స్థితిగతులను కూడా గుర్తించాలి. ఈ సర్వే దేశానికి దిక్సూచి కావాలని కోరుకుంటున్న సిఎం రేవంత్ అందుకు అనుగుణంగానే సర్వేకు సంబంధించిన విధివిధానాలు ఉండేలా చూసుకోవాలి.అన్ని జిల్లాల్లో ఈ సర్వేపై సమావేశాలు నిర్వహించి కాంగ్రెస్ శ్రేణులను అందుకు సమాయత్తం చేయాలి. పిసిసి అధ్యక్షుడు ఇప్పటికే అన్ని జిల్లాల డిసిసి అధ్యక్షులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే డిసిసి అధ్యక్షులు, ఆయా జిల్లాల్లో కులగణన ప్రాధాన్యత, ప్రచార అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. కులగణన కోసం ప్రభుత్వం ఇప్పటికే జీఓ నెం 199 ద్వారా బిసి కమిషన్ చైర్మన్‌గా నిరంజన్‌ను, రాపోలు జయ ప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మిలను మెంబర్లుగా నియమించింది. ఇక రాష్ట్ర ప్లానింగ్ డిపార్ట్ మెంట్‌ను నోడల్ డిపార్ట్ మెంట్‌గా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు, ఎస్సీ, ఎస్టీ పౌరులతో పాటు ఇతర బలహీనవర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలపై ప్రణాళికలు రచ్చించి వాటిని అమలు చేయడం కోసం ఫిబ్రవరిలోనే శాసనసభలో ఈ సర్వే కోసం ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఇంటింటికి సమగ్ర సర్వే ,కులగణనను సంబంధించిన

ప్రశ్నావళిని ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తం 56 ప్రధాన ప్రశ్నలతో పాటు 19 అనుబంధ ప్రశ్నలతో కలిపి మొత్తం 75 ప్రశ్నలను ఖరారు చేసింది. పార్ట్-1లో యజమాని, కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలకు సంబంధించి 58 ప్రశ్నలుండగా పార్ట్-2లో కుటుంబ వివరాలకు సంబంధించి 17 ప్రశ్నలున్నాయి. మొత్తం 7 పేజీల్లో వీటిని పూరించాల్సి ఉంటుంది. కుటుంబ యజమానితో పాటు కుటుంబంలోని సభ్యుల వ్యక్తిగత వివరాలను ప్రభుత్వం సేకరించనుంది. పార్ట్-1లో వ్యక్తిగత వివరాల్లో మతం, సామాజిక వర్గం, కులం, ఉప కులంతో పాటు మాతృభాష, వైవాహిక స్థితి, పాఠశాల రకం, విద్యార్హత, ఉద్యోగం, ఉపాధి, కుల వృత్తి, వార్షిక ఆదాయం, ఐటి రిటర్న్, స్థిరాస్తులు, ధరణి పాసుబుక్ నెంబర్, రిజర్వేషన్‌తో పొందిన ప్రయోజనాలు, గత ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి లబ్దిపొందిన సంక్షేమ నివేదికలా ఉండాలి. ఏ కార్యక్రమం చేపట్టాలన్నా, పథకాలు రచించాలన్నా ఇదో నిఘంటువులా ఉండాలి. ఇకపోతే కుటుంబ వివరాలు పార్ట్-2లో నమోదు చేస్తారు. ఇందులో గత ఐదేళ్లలో తీసుకున్న రుణాల వివరాలు, పశుసంపద, స్థిరాస్తి, చరాస్తి వివరాలు, రేషన్ కార్డు నెంబర్, నివాస గృహం రకం, మరుగుదొడ్డి, గ్యాస్ కనెక్షన్ వివరాలు తెలపాల్సి ఉంటుంది. ఆధార్ వివరాలు తప్పనిసరి కాదని ఇందులో స్పష్టం చేశారు. సమగ్ర కుటుంబ సర్వే లాంటి ప్రశ్నలనే ప్రభుత్వం ఇందులో పొందుపరిచింది. అయితే ఆధార్ కూడా పొందు పర్చాలి. ఓటరు వివరాలను కూడా పొందుపరిస్తే మంచిది.

గత ప్రభుత్వంలో జరిగిన సర్వేలో 8 అంశాలు, 94 ప్రశ్నలు చేరుస్తూ 2014 ఆగస్టు-19వ తేదీన సమగ్ర కుటుంబ సర్వే ద్వారా రాష్ట్రంలోని కోటి గృహాలు, 3.68 కోట్ల జనాభాకు సంబంధించి ఆర్థిక సామాజిక వివరాలను సేకరించింది. ఆ వివరాలు లేవంటున్నారు. అప్పటితో పోలిస్తే ఈ కులగణన సర్వేలో దాదాపు 90శాతం ప్రశ్నలు మళ్లీ పునరావృతం అయ్యాయి. కుటుంబసభ్యుల అనారోగ్య వివరాలు అందులో ఉండగా ఇప్పుడు కులాలకు సంబంధించిన ప్రశ్నలు అదనంగా ఉన్నాయి. గతంలో ఆధార్ వివరాల నమోదు తప్పనిసరి చేయగా ఇప్పుడు ఐచ్ఛికంగా ఉంచారు. అయితే సర్వే అన్నప్పుడు ఒక్కో కుటుంబానికి సంబంధించిన అన్ని వివరాలు తీసుకుంటేనే సమగ్రంగా ఉంటుంది. అలాగే భూములు, పశువువల వివరాలు కూడా కుటుంబ సభ్యుల ద్వారానే తెలుస్తాయి అవి కూడా సేకరించాలి. అప్పుడే సమగ్ర సర్వేకు అర్థం ఉంటుంది. ఈ దిశగా సర్వే విధానాలతో ముందుకు సాగితే మంచిది.


(ఆధ్యాత్మిక చింతన)

### శ్రీశైల మల్లన్న ఆలయంలో కార్తీక మాసోత్సవాలు

### నెల రోజులపాటు గర్భాలయ దర్శనాల నిలిపివేత

**అ**ష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటైన శ్రీశైల మల్లన్న ఆలయంలో కార్తీక మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. శనివారం నుంచి డిసెంబర్ 1 వరకు కార్తీక మాసోత్సవాలను నిర్వహించనున్నారు. ఆధ్యాత్మికంగా దివ్యమైనదిగా భావించే ఈ మాసంలో మల్లికార్జున స్వామివారి దర్శనానికి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. ఈనేపథ్యంలో నెల రోజులపాటు గర్భాలయ దర్శనాల ను అధికారులు నిలిపివేశారు. అదేవిధంగా శని, ఆది, సోమవారాల్లో మలన్న స్పర్శదర్శనాన్ని కూడా బంద్ చేశారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు సామూహిక అభిషేకాలు, స్పర్శ దర్శనాలు యధావిధిగా కొనసాగుతాయి. కార్తికమాసంలో దీపాలు వెలిగించడాన్ని భక్తులు శుభప్రదంగా భావిస్తారు. ఈ నేపథ్యంలో ఆలయ ఉత్తర మాఢ వీధుల్లో మట్టి దీపాలు వెలిగించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. కార్తీకమాస పర్వదినాలు, సెలవు రోజులలో భక్తుల సంఖ్య అధికంగా ఉండే అవకాశం ఉంది. కావున భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు వీలుగా కార్తీక మాసమంతా కూడా గర్భాలయ ఆర్జిత అభిషేకాలను పూర్తిగా నిలిపివేశారు. అలాగే కార్తీకమాస రద్దీ రోజులలో అనగా శని, ఆది, సోమ వారాలు శుద్ధ ఏకాదశి, కార్తీక పూర్ణిమ మొదలైన రోజులు స్వామివారి స్పర్శదర్శనం పూర్తిగా నిలిపివేశారు. ఈ రద్దీ రోజుల్లో సామూహిక ఆర్జిత అభిషేకాలను కూడా నిలిపివేశారు. కార్తీకమాసంలో ఉచిత స్పర్శదర్శనం తాత్కాలికంగా రద్దు చేశారు. సాధారణ రోజుల్లో రోజుకు మూడు విడతలుగా స్పర్శదర్శనం, మూడు విడతలుగా సామూహిక ఆర్జిత అభిషేకాలకు అవకాశం కల్పించబడుతుంది. కాగా భక్తులు స్పర్శదర్శనం టికెట్లను, ఆర్జిత అభిషేకాల టికెట్లను ఆన్‌లైన్‌లో మాత్రమే పొందవలసి ఉంటుంది. ఇప్పటికే నవంబర్ నెల టికెట్ల కోటాను దేవస్థానం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచడం జరిగింది. టికెట్ల లభ్యతను బట్టి ప్రారంభ సమయానికి కంటే ఒక గంట ముందు వరకు కూడా భక్తులు ఆన్‌లైన్ ద్వారా టికెట్లను పొందే అవకాశం కల్పించబడింది. టికెట్లను వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చు లేదా మొబైల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని కూడా టికెట్లు పొందవచ్చు.

# 13న తిరుమలలో కైశిక ద్వాదశి



తిరుమలలో నవంబరు 13వ తేదీన కైశిక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరిం చుకొని శ్రీవారి ఆలయంలో సాలకట్ల కైశిక ద్వాదశి ఆస్థానాన్ని టిటిడి ఘనంగా నిర్వహించనుంది. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారు. చారిత్రక వివరాలలోనికి వెళితే కైశిక ద్వాదశిని ప్రబోధనోత్సవం అని, ఉత్తానద్వాదశి అని కూడా వ్యవహరిస్తారు. వివిధ గ్రంథాల్లో పేర్కొన్న విధంగా స్థితికారుడైన శ్రీమహావిష్ణువును మేల్కొల్పే పర్వదినాన్ని కైశికద్వాదశిగా వ్యవహరిస్తారు. శ్రీమహావిష్ణువు ఆషాఢశుక్ల ఏకాదశినాడు గాఢ నిద్రలోకి వెళ్ళారు. కైశికద్వాదశినాడు ఆయనను మేల్కొల్పు చేయడం రివాజు. సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు స్వరూపంగా భావించే కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైవున్న శ్రీవారి ఆలయంలో కైశికద్వాదశి మహోత్సవాన్ని ప్రతిఏటా టిటిడి ఘనంగా నిర్వహిస్తుంది.పురాణాల ప్రకారం శ్రీవైష్ణవ క్షేత్రాల్లో నిర్వహించే ముఖ్యమైన పర్వదినాల్లో కైశికద్వాదశి ఒకటి. శ్రీ వరాహ స్వామి కైశికపురాణంలోని 82 శ్లోకాలతో శ్రీ భూదేవికి కథగా చెప్పిన రోజును కైశిక ఏకాదశిగా పిలుస్తారు. ఈ కథ ఆధారంగా కైశిక ద్వాదశి ప్రత్యేకతను సంతరించుకుంది. కైశికద్వాదశి పురాణ నేపథ్యం విశేష ఘట్టాలతో కూడుకున్నది. శ్రీనంబదువాన్ (సత్యమూర్తి) అనే భక్తుడు స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించడానికి వెలుతుండగా మార్గమధ్యంలో ఒక బ్రహ్మరాక్షసుడు తారసపడి తినేస్తానన్నాడు. అందుకు నంబదువాన్ సమాధానంగా తాను ప్రస్తుతం శ్రీవారికి సంకీర్తనార్చన చేయడానికి వెళుతున్నానని తప్పక తిరిగివచ్చి ఆ బ్రహ్మరాక్షసుని క్షుద్బాధను తీరుస్తానని ప్రమాణం చేశాడు. అన్న ప్రకారం స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించి బ్రహ్మరాక్షసుని చెంతకు వచ్చాడు. భక్త నంబదువాన్ భక్తికి, సత్యనిరతికి ముగ్ధుడై స్వామివారు మోక్షం ప్రసాదించారు. ఈ విధంగా ఉత్తానద్వాదశికి కైశికద్వాదశి అనే నామకరణం కలిగింది. 14వ శతాబ్దంలో ఉగ్రశ్రీనివాసమూర్తి ఊరేగింపు జరుగుతూ ఉండగా సూర్య కిరణాలు స్వామివారి విగ్రహం మీద పడగానే భాగీ అగ్ని ప్రమాదం జరిగింది. అప్పటి నుండి సూర్యోదయానికి ముందే ఊరేగింపు నిర్వహిస్తున్నారు. ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా సూర్యోదయానికి ముందే తెల్లవారుఝామున ఆలయ అర్చకులు తిరుమాడ వీధులలో ఊరేగిస్తారు. అనంతరం ఆలయం లోపల ఉదయం 6 నుండి ఉదయం 7.30 గంటల వరకు కైశిక ద్వాదశి ఆస్థానాన్ని పురాణ పారాయణం ద్వారా ఘనంగా నిర్వహిస్తారు. దీనితో సాలకట్ల కైశికద్వాదశి ఉత్సవం పూర్తవుతుంది.

# కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ విప్లవాత్మక నిర్ణయమే బీసి కులగణన...

## బడుగు, బలహీన వర్గాల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుంది...

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...



**కూకట్ పల్లి, నవంబర్ 02 (క్రైమ్ మిర్రర్):** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ కులగణన ప్రక్రియపై సూచనలు సలహాల పై సన్నాహక సమావేశం కొంపల్లి లోనీ కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, మేడ్చెల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, టీపీసీసీ జనరల్ సెక్రటరీ భూపతి రెడ్డి నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణాలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడగానే సామాజిక, ఆర్థిక, రాజకీయ కులగణన చేస్తామని గతంలో రాహుల్ గాంధీ మాట ఇచ్చారని, ఆమాటను నిలబెట్టడం ప్రతి కాంగ్రెస్ నేత బాధ్యతని అన్నారు. బడుగు, బలహీన వర్గాల సామాజిక న్యాయం సంపద సమాన పంపిణీ కొరకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. 1931లో మొదటి సారి సమగ్ర కులగణన జరిగిందని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ హయాంలోనే 2011లో కులగణన జరిగిందని, తెలంగాణలోనూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే కులగణన జరుగుతుందని, బడుగు, బలహీన వర్గాల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ విప్లవాత్మక నిర్ణయాన్ని దిగ్విజయంగా అమలు చేయడంలో ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త తమ వంతు పాత్ర పోషించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



## ఘనంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు..

**కూకట్ పల్లి, నవంబర్ 02 (క్రైమ్ మిర్రర్):** ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. బల్మూరు వెంకట్ జన్మదినం సందర్భంగా ఆయనను రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు జవహర్ బల్ మంచ్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ మర్యాదపూర్వ కలిసి పూలబోకే అందించి, శాలువాతో సత్కరించి, కేకు కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కార్తీక మాసం సందర్భంగా అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమం...



**కూకట్ పల్లి, నవంబర్ 02 (క్రైమ్ మిర్రర్):** కార్తీక మాసం సందర్భంగా శనివారం కెపిహెచ్బి రోడ్ నెంబర్ 2 సాయిబాబా మందిరంలో అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయిబాబా ఆలయ ఫౌండర్, కమిటీ అధ్యక్షుడు ఎల్ నాగేశ్వరరావు, ఎల్ రాజు, శ్రీ సాయి మణికంఠ భక్త సమాజం వారు 14 సంవత్సరాల నుండి అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ప్రేమ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై అయ్యప్ప స్వాములకు అన్న వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా ఈనెల నవంబర్ 2 తేదీ నుండి జనవరి 5 వరకు స్వాములకు నిత్య అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్ల శంకర్, ఆడబాల షణ్ముఖ, గడ్డం వీర, వెంకట్, సూర్య, భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది నుంచి సదర్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తూ... యాదవుల దీర్ఘకాలిక కళను నెరవేర్చింది...

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం."



**కూకట్ పల్లి, నవంబర్ 02 (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ లో కొరమ్స్ సదర్ సయ్యటా ఆధ్వర్యంలో, మూసాపేట్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదర్ ఉత్సవాల్లో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా హాజరై సదరు ఉత్సవాలను తిలకించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సదర్ అనేది యాదవుల ఖాదర్ అని, అందుకే ప్రతీ దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసుకునే సదర్ ఉత్సవాల సమ్మేళనాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది నుంచి అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించడం హర్షణీయమని అన్నారు. యాదవుల ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పేందుకు దశాబ్దాలుగా సదర్ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. యాదవుల ఐక్యత, పాడిపంటలు, పశు సంపదను ప్రతి బింబిస్తూ ప్రతీ ఏటా యాదవులు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించే సదర్ పండుగ ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ఆ కృష్ణుని ఆశీస్సులతో యాదవ సోదరులు అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, పులి శ్రీకాంత్ పటేల్, ఐలయ్య యాదవ్, ఎల్లేష్ యాదవ్, అనిల్ యాదవ్, శేఖర్ గజానంద్, వెంకటేష్ యాదవ్, కర్క పెంటయ్య, ఐఎన్ టియుసి నాయకులు నరసింహయాదవ్, మల్లేష్ యాదవ్, గణేష్ యాదవ్, వేంకటేష్, పెద్ద ఎత్తున యాదవ సోదరులు పాల్గొన్నారు.





## వంద శాతం చెత్త సేకరణ చేపట్టాలి

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర

గండిపేట్(క్రైం మిర్రర్): పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని ఇంద్రరెడ్డినగర్, శాంతినగర్, భాగ్యరాజ్‌నగర్‌లలో తడి, పొడి చెత్త సేకరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద శాతం ఇంటింటి చెత్త సేకరణ జరగాలని సూచించారు. ప్రజలు తమ ఇంట్లోని చెత్తను చెత్త సేకరణ కార్మికులకు అందజేయాలన్నారు. చెత్తను రోడ్లకు ఇరువైపుల, కాళీ ప్రదేశాల్లో వేయవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ చంద్రశేఖర్, శానిటరీ జవాన్లు మల్లేష్, వెంకటేష్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

**క్రైమ్ మిర్రర్, కేశంపేట:** విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఆదివారం కేశంపేట్ అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయం ఆవరణలో విద్యుత్ సమస్యలపై ఉదయం 10 .30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఫిర్యాదుల పైన సదస్సు ఉంటుందని విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ ఈశ్వర్ తెలిపారు. మండలంలోని ప్రజలు విద్యుత్ పై ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించుకోవాలని కోరారు. మండల ప్రజలు ఈ వినియోగ దారుల దినోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నూజివీడు సీడ్స్ వారి పుష్కల్ తో అధిక దిగుబడి

మునుగోడు క్రైమ్ మిర్రర్ : మునుగోడు మండలములోని కచలాపురం గ్రామానికి చెందిన గురిజ ముత్తయ్య అనే ఆదర్శ రైతు సాగుచేసిన నూజివీడు సీడ్స్ వారి పుష్కల్ వరిపై శనివారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది.టీఎస్ఎల్ సైదులు మాట్లాడుతూ గత 50 ఎండ్లకుపైగా రైతులకు నాణ్యమైన మరియు ఆధునిక పద్ధతిలో విత్తనాలు అందించడం ద్వార ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతునాయన్నారు.అందులో భాగంగా వచ్చిన పుష్కల్ 9153 రకం మంచి ఫలితాలు ఇస్తూ,అగ్గి తెగులు సమర్థవంతంగా తట్టుకుంటుదన్నారు. ప్రతీ కంకిలో అధిక గింజలు ఉండడంతో దిగుబడి కూడ అధికంగా వస్తుంది. రైతులు సంతోషం వ్యక్తం చేశారు.డీలర్స్ మాట్లాడుతు ఖర్చు తక్కువ దిగుబడి అధికం అన్నారు. నూజివీడు ప్రతినిధి ఎండిఓ నర్సింహ్మా పాల్గోన్నారు..






## మార్కండేయనగర్ కాలనీలో డ్రైనేజీ పనులను పరిశీలించిన వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడెం రమేష్

గండిపేట్(క్రైం మిర్రర్): డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి శాశ్వత పరిష్కారాలకు చర్యలు చేపడుతున్నామని మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడెం రమేష్ అన్నారు. డివిజన్ పరిధిలోని మార్కండేయనగర్ కాలనీలో జరుగుతున్న డ్రైనేజీ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా పాడైన డ్రైనేజీల కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులకు గురైయ్యారన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో అధికారులను కలిసి సమస్యను వివరించామన్నారు. అధికారులు స్పందించి వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. నూతన డ్రైనేజీ వ్యవస్థ పనులను త్వరితగతిన చేపట్టి ప్రజల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలన్నారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, కార్పొరేటర్ గోకరి సురేష్‌గౌడ్‌లు..





**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, కార్పొరేటర్ గోకరి సురేష్‌గౌడ్‌లు హజరై అభివృద్ధి పనులను ప్రారంభించారు. శిశుమందిర్ విద్యాపీఠం ఆపోజిట్ ధాత్రి కాలనీ, ఓంనగర్ కాలనీ రోడ్డు వీటితో పాటు ఎన్నో రోజుల నుంచి పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేపట్టారు. తమ కాలనీల్లో నెలకొన్న సమస్యలకు పరిష్కారాలు చూపిస్తున్నందుకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ లతా ప్రేమ్ గౌడ్, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, కార్పొరేటర్లు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# బిజెపి పార్టీ సీనియర్ నాయకుడికి అరుదైన గౌరవం దక్కింది

## టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులుగా ఘనపూర్ వెంకటయ్య గౌడ్ నియామకం

### నియామక పత్రాన్ని అందజేసిన బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాదరావు

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** టెలికాం అడ్వైజర్ కమిటీ సభ్యులుగా బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఘనపురం వెంకటయ్య గౌడ్ కు దక్కడం ఎంతో అభినందనీయమని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాదరావు సూచించారు.వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో శనివారం వెంకటయ్య గౌడ్ కు నియామక పత్రం అందజేసి వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీకి వెంకటయ్య గౌడ్ చేసిన సేవలు మరువలేనివని ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి చేసిన సేవలు గుర్తించి ఈ అరుదైన గౌరవం దక్కడం ఎంతో సంతోషకరం మైన విషయమని అన్నారు.అదేవిధంగా వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ బిజెపి పార్టీకి చేసిన సేవలను గుర్తించి టెలికాం అడ్వైజర్ కమిటీ సభ్యునిగా నియమించినందుకు బిజెపి పార్టీ రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య, కుల్కచర్ల మాజీ సర్పంచ్ డాక్టర్ జానకి రామ్ చౌహన్,బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, కుల్కచర్ల మండల మాజీ వైస్ ఎంపీపీ సంగ్యం లక్ష్మయ్య, గుండుమల్ల రాజేశ్వర్,కిసాన్ మోర్చా జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఏదుల సంతోష్ గౌడ్,మాజీ ఉపా సర్పంచ్ గుంటి సాయన్న,వేపూరి యాదయ్య, బిజెపి పార్టీ యువ నాయకులు అల్లం చింటూ,పర్సాపురం శివ కళ్యాణ్,ఏదుల శివ కుమార్, కమ్మరి జస్వంత్,తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 02 (క్రైమ్ మిర్రర్ ):** కొత్తగూడెం నెహ్రూనగర్ లో గల గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను జిల్లా కలెక్టర్ జితే ష్ వి.పాటిల్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గురుకుల వసతి గృహం లో సౌకర్యాలు సమస్యలను విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. నిబంధనల ప్రకారం విద్యార్థులకు అందించాల్సిన ఆహారం, విద్యా సామాగ్రి ఇతర సౌక ర్యాల గురించి అక్కడ విద్యార్థులను అడిగి తెలుసుకుంటూ వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కళాశాల ప్రిన్సిపల్ అనురాధను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినిలకు కావలసిన మెరుగైన వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. రాబోయే న్యాక్ అక్రిడేషన్ కోసం మరియు విద్యార్థులు ఉన్నత భవిష్యత్తు ప్రణాళికలు ఏ విధంగా నిర్మించుకోవాలి అని విద్యార్థులకు మరియు సిబ్బందికు తగు సూచనలు చేశారు. విద్యార్థినులు ఏవైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళా శాల ప్రిన్సిపల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

### డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కల్వకుంట్ల గ్రామానికి చెందిన మట్టిపల్లి లలిత కు మంజూరైన 60 వేళ రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అందజేశారు...నిరుపేద కుటుంబాలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది వుంటుందన్నారు.మండల అధ్యక్షుడు బిమనపల్లి సైదులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, వేమిరెడ్డి జితేందర్ రెడ్డి,కుంభం యాదగిరి రెడ్డి తదితరులు ఉన్నారు.

# హెూంగార్డు ఆఫీసర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### ఎస్పీ రోహిత్ రాజు.

### వినతిపత్రం అందజేసిన జిల్లా హెూంగార్డ్స్ ఆఫీసర్స్ అసోసియేషన్.



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 02 (క్రైమ్ మిర్రర్):** నిత్యం ప్రజలకు సేవలు అందిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పాటుపడే పోలీసులకు సహాయకారులుగా పనిచేసే హెూంగార్డు ఆఫీసర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని హెూంగార్డ్స్ సమస్యలను అసోసియేషన్ తరపున వినతిపత్రం రూపంలో ఎస్పీ కి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హెూంగార్డు ఆఫీసర్స్ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలోని ఆస్పత్రుల్లో, విద్యా సంస్థల్లో ఫీజుల రాయితీ గురించి యాజమాన్యాలతో చర్చిస్తామని తెలియజేసారు. జిల్లాలో పనిచేసే హెూంగార్డ్ ఆఫీసర్స్ అందరూ క్రమశిక్షణతో, సమయపాలన పాటిస్తూ తమ తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఉద్యోగ పరంగా మరియు వ్యక్తిగత పరంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ఎస్పీ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, హెూమ్గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, ఎంటిఓ సుధాకర్, హెూంగార్డ్స్ అసోసియేషన్ సభ్యులు మరియు తదితరులు పాలోన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

### పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారా ములు



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 02 (క్రైమ్ మిర్రర్ ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం దేగలమడుగులోని జన్నింగ్ మిల్లులో సీసీఐ ద్వారా ప్రత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు తేమ శాతం ద్వారా పత్తి గిట్టుబాటు ధర నిర్ణయించబడు తుందని,సీసీఐ కొనుగోలు కేంద్రంలో ప్రయివేట్ వ్యాపారులను ప్రోత్సాహించవద్దని,సీసీఐ బయ్యర్ మాత్రమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలనీ కోరారు.రైతులు తేమ శాతం తక్కువ ఉండేలా చూసుకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలోరైతులకు ఎటువంటి నష్టం చేసిన వారి కోసం పోరాటం చేసేందుకు ఎమ్మెల్యే తో పాటుగా కాంగ్రెస్ నేతలు సిద్ధంగా ఉంటామని సీసీఐ కేంద్ర నిర్వాహకులు నిష్పక్షపాతంగా ఉండాలని కోరారు.

# చనిపోయిన తల్లి నేత్రాలను ఎల్వి ప్రసాద్ హాస్పిటల్ కి అందించిన మాజీ ఎంపీటీసీ



క్రైమ్ మిర్రర్ షాబాద్: మానవత్వ దృక్పథంతో తన తల్లి ఈరోజు మధ్యాహ్నం రెండు గంటల సమయం చనిపోయింది తన తల్లి కళ్ళు మరొకరికి ఉపయోగపడతాయనే భావనతో తన తల్లి కళ్ళను హైదరాబాదులోని ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి అందించిన తాళ్లపల్లి మాజీ ఎంపీటీసీ మద్దూరి పాండు.

**వివరాల్లోకి వెళ్తే:**రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని తిమ్మారెడ్డి గూడ గ్రామ పంచాయతీకి చెందిన మద్దూరి పోచమ్మ (65) శనివారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో మరణించింది ఈ విషయం తెలుసుకున్న తన కొడుకు తాళ్లపల్లి మాజీ ఎంపీటీసీ తన తల్లి కళ్ళు వృధాగా పోకుండా మరొకరికి ఉపయోగపడాలనే దాతృత్వంతో, మానవతా దృక్పథంతో బాధలో ఉన్నా కూడా బాధను దిగమింగుకొని తన తల్లి కళ్ళను ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి అందించడం జరిగింది తన తల్లి లేకపోయినా తన తల్లి కళ్ళు మరొకరికి ఉపయోగపడి ఈ ప్రపంచాన్ని చూడాలనే నెపంతో దానం చేసినట్టు ఆయన తెలిపారు ఈ దాతృత్వానికి పలువురు అభినందించారు.

# రావిర్యాల శివాలయంలో ప్రారంభమైన కార్తీకసేవా కార్యక్రమం

### గత 12సంవత్సరాలుగా కొనసాగుతున్న కార్తీక సేవా

### గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలిౕ కార్టిక సేవ భజన మండలి





**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాలలో గత 12సంవత్సరాలనుండి కార్తీక సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు గ్రామ ప్రజలు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలొ శివాలయం లొ పరమశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి భజన కార్యక్రమంతో ప్రారంభిస్తారు గత 12సంవత్సరాలనుండి ఈ కార్తీక సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు, ప్రతి రోజు గ్రామంలోని ఒకరి ఇంటిలో కార్తీక సేవా భజనకార్యక్రమాన్ని నిర్వహిస్తూ 41రోజు మండలం చేసి చివరి రోజు అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహింస్తారు,గ్రామంలోని ప్రతి ఒకరు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వుండాలని శివుని ప్రార్థిస్తూ వేడుకోవడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు, ప్రతి ఒక్కరు ఇంతటి మహెూత్తరమైన కార్యక్రమంలో పాల్గొని పార్వతి పరమేశ్వరుని ఆశీస్సులు పొందగలరని కోరారు. ఈ కార్యక్రమంలో కార్తీక సేవా భజన మండలి సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో ఎదగాలి

### కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** యువత స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపి ఎదగాలని పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు తమన్నాగారి. రామ్మోహన్ రెడ్డి సూచించారు. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని బహార్ పేటలో ఎమ్ ఎస్ బ్రదర్స్ కంప్యూటర్ ఇనిస్ట్యూట్ను శనివారం వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాలకు ఆశపడకుండా స్వయం ఉపాధి ని ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డపల్లి. కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాల్ కృష్ణ ప్రసాద్, కృష్ణ, ఎమ్ ఎస్ బ్రదర్స్ కంప్యూటర్ ఇనిస్ట్యూట్ను నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం హర్షనీయం

### దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాం పట్ల ప్రైవేటు ఆసుపత్రులు ఉదారత చూపించి ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా దోమ గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం సాధన మల్టీ స్పెషయాలిటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంను ఆయన ప్రారంభించారు. గ్రామస్తులతో కలిసి ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా శిబిరంలో అందించే వైద్య పరీక్షలు ఉచిత మందుల పంపిణి గురుంచి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రులకు వస్తే ఫీజు లు కూడా తక్కువగా తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఆరోగ్యాంగా ఉండేలా రోజూ వారి తీసుకునే ఆహార సలహాలు ఇతర సూచనలు అందించాలని వైద్య బృందాన్ని కె రాజిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ పరిగి వెంకటయ్య ,డాక్టర్ అన్వర్, ఆస్పత్రి సిబ్బంది రామస్వామి,మాలి శివకుమార్ రెడ్డి గ్రామప్రజలు తదితరులు పాలోన్నారు.





## హిందీ నేర్పిస్తారా? ఎలాన్ మస్క్ అదిరిపోయే ఆఫర్

ఎలాన్ మస్క్‌కు చెందిన కృత్రిమ మేధస్సు సంస్థ ఎక్స్ఏఐ హిందీ ట్యూటర్లకు అదిరిపోయే ఆఫర్ ప్రకటించింది. తమ సంస్థలో ఏఐ ట్యూటర్‌లుగా పనిచేయడానికి భాషా నిపుణుల కోసం గ్లోబల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను ప్రారంభించింది. ఇంగ్లీష్‌తోపాటు హిందీ, ఫ్రెంచ్, చైనీస్ లేదా అరబిక్ వంటి ఇతర భాషలలో నిపుణులను నియమించుకుంటోంది. తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేస్తున్న ఈ ఉద్యోగాలకు ఏఐ మోడల్స్ భాషా అభ్యాస ప్రక్రియలకు మార్గనిర్దేశం చేయడంలో ద్విభాషా కమ్యూనికేషన్, సాంకేతిక రచన లేదా జర్నలిజంలో నైపుణ్యం అవసరం. "బలమైన పరిశోధనా నైపుణ్యాలు, వివిధ సమాచార వనరులు, డేటాబేస్‌లు, ఆన్‌లైన్ వనరులను ఇంగ్లీష్ నుంచి ఇతర భాషలలోకి మార్చగల సామర్థ్యం చాలా అవసరం" అని ఉద్యోగ వివరణ పేర్కొంది.

**వర్క్ ఫ్రమ్ హోమ్**

ఎక్స్ఏఐ ప్రకటించిన ఈ ట్యూటర్ ఉద్యోగాలు పూర్తిగా రిమోట్ అంటే వర్క్ ఫ్రమ్ హోమ్. అ?భ్యర్థులు స్థానిక టైమ్ జోన్‌లో సోమవారం నుండి శుక్రవారం వరకు, ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు పనిచేయవచ్చు. అయితే ఈ ఉద్యోగ కాల పరిమితి ఆరు నెలలు మాత్రమే ఉంటుంది. దీనికి ఎంపికైనవారికి ప్రామాణిక వైద్య ప్రయోజనాలతో పాటు అర్హతలు, అనుభవాన్ని బట్టి గంటకు 35 నుండి 65 డాలర్లు (రూ. 2,900 నుండి రూ. 5,400) వరకు చెల్లిస్తారు.

# మారిన క్రెడిట్‌కార్డ్ రూల్స్..




హైదరాబాద్: క్రెడిట్ కార్డ్ వినియోగదారులకు ముఖ్య గమనిక. క్రెడిట్ కార్డు నిబంధనల్లో కొన్ని మార్పులు చోటుచేసుకున్నాయి. రివార్డు పాయింట్ల వ్యాలిడిటీ, ఆన్‌లైన్‌లో బిల్లుల చెల్లింపులు, ఫ్యూయెల్ సర్‌చార్జీల విషయంలో కోతలు, వాతలు విధించాయి. ఈ కొత్త రూల్స్ శుక్రవారం నుంచే అమల్లోకి వచ్చాయి. దేశంలోనే అతి పెద్ద ప్రభుత్వ, ప్రైవేటురంగ బ్యాంకులైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఐసీఐసీఐ తమ క్రెడిట్ కార్డ్ నిబంధనల్లో మార్పులు చేశారు. మీరు కూడా ఈ బ్యాంకుల క్రెడిట్ కార్డులు వాడుతున్నారా.. అయితే ఈ మార్పుల గురించి తెలుసుకొని జాగ్రత్తగా వాడుకోండి.

**ఎస్‌బీఐ ఏయే మార్పులు చేసిందంటే..**

రివార్డ్ పాయింట్ల వ్యాలిడిటీని ఎస్‌బీఐ మార్చింది. దీంతో రివార్డ్ పాయింట్లు పరిమిత సమయం వరకు మాత్రమే చెల్లుబాటు అవుతాయి. అందువల్ల నిర్ణీత సమయంలోపే వాటిని వాడుకోవాల్సి ఉంటుంది. ఇక క్రెడిట్ కార్డ్‌తో ఈఎంఐ ద్వారా కొనుగోళ్లు చేస్తే, దానిపై కొన్ని అదనపు చార్జీలు వసూలు చేయనుంది. ఈ నేపథ్యంలో పెద్దమొత్తంలో కొనుగోలు చేసేటప్పుడు సంబంధిత చార్జీల గురించి కార్డుహోల్డర్స్ తెలుసుకోవడం మంచిది. ఇక బిల్లు చెల్లింపుల విషయానికి వస్తే.. ఆన్‌లైన్ బిల్లు చెల్లింపులు, ఆటో డెబిట్ లావాదేవీలు మొదలైన వాటిపై అదనపు చార్జీలు వసూలు చేయనుంది.

**ఐసీఐసీఐ క్రెడిట్ కార్డ్..**

ప్రైవేటు రంగంలో అతిపెద్ద బ్యాంక్ అయిన ఐసీఐసీఐ కూడా క్రెడిట్ కార్డు నిబంధనలను మార్చింది. ఇందులో భాగంగా క్రెడిట్ కార్డ్‌లపై ఇంధన సర్‌చార్జీలపై ఇచ్చే మినహాయింపుల్లో మార్పులు చేసింది. కొన్ని కార్డ్‌లలో ఈ సదుపాయాన్ని పూర్తిగా తొలగించగా మరికొన్ని కార్డ్‌లలో పరిమితి ఆధారంగా అందుబాటులో ఉంటుంది.

రివార్డ్ పాయింట్ల రిడెంప్షన్ ప్రక్రియను కూడా మార్చింది. నిర్దిష్ట కేటగిరీలలో రివార్డ్ పాయింట్‌ల రీడెంప్షన్ మునుపటి కంటే భిన్నంగా ఉంటుంది. వాటిలో కొన్ని పరిమితులు ఉండవచ్చు. ఇక ఈఎంఐలో చేసిన కొనుగోళ్లపై వడ్డీ రేట్లలో మార్పులు చోటుచేసుకున్నాయి. కార్డు రకం, లావాదేవీని బట్టి కొత్త వడ్డీ రేట్లు మారవచ్చని వెల్లడించింది.




## డిసెంబర్ నాటికి వెయ్యి సర్వీస్ సెంటర్లు: భవిష్ అగర్వాల్

బెంగళూరు: ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ తమ సర్వీస్ సెంటర్లను 30 శాతం మేర పెంచుకుంది. కొత్తగా 50 సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు 500 మంది టెక్నీషియన్లను నియమించుకున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కస్టమర్లకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఇది దోహదపడగలదని వివరించాయి. అలాగే, సర్వీస్ వ్యూహాలు, ప్రక్రియలను మెరుగుపర్చుకునేందుకు తగు సూచనలు ఇచ్చేందుకు ఎర్నస్ట్ అండ్ యంగ్‌ను నియమించుకున్నట్లు పేర్కొంది. ఓలా వాహన సర్వీసులపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. అత్యుత్తమ ఆఫ్టర్%-%సేల్స్ అనుభూతిని అందించేందుకు 2024 డిసెంబర్ నాటికి తమ సర్వీస్ నెట్‌వర్క్‌ను 1,000 సెంటర్లకు పెంచుకోనున్నట్లు ఓలా వ్యవస్థాపకుడు, సీఎండీ భవీష్ అగర్వాల్ సెప్టెంబర్‌లో ప్రకటించారు.

## పడిపోతున్న ఫారెక్స్ నిల్వలు

### నెల రోజుల్లో 20 బిలియన్ డాలర్లు ఔట్



న్యూఢిల్లీ, : దేశంలోని ఫారెక్స్ రిజర్వులు అంతకంతకూ కరిగిపోతున్నాయి. అక్టోబర్ 25తో ముగిసిన వారంలోనూ మరో 3.4 బిలియన్ డాలర్లు హరించుకుపోయాయి. దీంతో దాదాపు గత నెల రోజుల్లో చోటుచేసుకున్న వరుస పతనాల్లో విదేశీ మారకపు నిల్వలు ఏకంగా 20 బిలియన్ డాలర్లకుపైగా పడిపోయినట్టైంది. సెప్టెంబర్ 27న 704.9 బిలియన్ డాలర్లుగా ఉంటే, గత నెల 25 నాటికి 684.8 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఈ మేరకు శుక్రవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తెలియజేసింది. సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 25దాకా ప్రతీ వారం 3.7, 10.7, 2.2, 3.4 బిలియన్ డాలర్ల చొప్పున క్షీణించాయి. ఇక భారతీయ ఫారెక్స్ నిల్వల్లో అత్యధిక శాతం ఫారిన్ కరెన్సీ అసెట్స్ ఇవి గత నెల 25 నాటికి 593.75 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వారం రోజుల్లో 4.48 బిలియన్ డాలర్లు తగ్గిపోవడం గమనార్హం. అలాగే బంగారం నిల్వలు 1 బిలియన్ డాలర్ల మేర పెరిగి 68.5 బిలియన్ డాలర్లకు చేరాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డీఆర్‌లు) 18.2 బిలియన్ డాలర్లుగా ఉన్నట్టు ఆర్బీఐ వెల్లడించింది. మరోవైపు ఫారెక్స్ రిజర్వుల్లో భారత్ ప్రపంచంలోనే నాల్గో స్థానంలో ఉన్నది. చైనా, జపాన్, స్విట్జర్లాండ్ తర్వాత దేశంలోని విదేశీ మారకపు నిల్వలే ఎక్కువగా ఉన్నట్టు గణాంకాలు చెప్తున్నాయి.

## క్యూ2లో షీలా ఫోమ్ లాభం భేష్

నోయిడా, నవంబర్ 1: దేశీయ మార్కెట్‌లో స్లీప్‌వెల్, కర్లాన్ తదితర ప్రముఖ బ్రాండ్లతో పరుపుల్ని విక్రయిస్తున్న షీలా ఫోమ్ లిమిటెడ్ లాభాలు ఆకర్షణీయంగా ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో రూ.43 కోట్ల నికర లాభాన్ని సంస్థ ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24) ఇదే త్రైమాసికంతో పోల్చితే సుమారు 12 శాతం పెరిగింది. స్టాండలోన్ రెవిన్యూ రూ.602 కోట్లుగా ఉన్నది. మునుపటితో చూస్తే దాదాపు 42 శాతం ఎగబాకడం గమనార్హం. అలాగే ఏకీకృత ఆదాయం రూ.813 కోట్లుగా నమోదైంది. గతంతో చూస్తే సుమారు 32 శాతం ఎగిసింది. కాగా, ఈసారి స్లీప్‌వెల్ ఉత్పత్తులకు డిమాండ్ 40 శాతం, కర్లాన్ గిరాకీ 26 శాతం పెరిగినట్టు కంపెనీ వెల్లడించింది. ఆటోమోటివ్, ఫుట్‌వేర్ తదితర మార్కెట్ల నుంచి కూడా డిమాండ్ పెరిగిందని ఈ సందర్భంగా షీలా ఫోమ్ వివరించింది.

Sleepwell

# జీఎస్టీ వసూళ్లు అదుర్స్

### గత నెలలో రూ.1.87 లక్షల కోట్లపైనే




న్యూఢిల్లీ, నవంబర్ 1: వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు గత నెల అక్టోబర్‌లో పెద్ద ఎత్తున నమోదయ్యాయి. ఏకంగా రూ.1.87 లక్షల కోట్లకుపైగా వచ్చాయి. జీఎస్టీ మొదలైన దగ్గర్నుంచి ఇంతలా కలెక్షన్స్ ఉండటం ఇది రెండోసారే కావడం గమనార్హం. ఈ ఏడాది ఏప్రిల్‌లో అత్యధికంగా రూ.2.10 లక్షల కోట్లు వసూలైంది. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడే ఎక్కువగా ఉన్నాయి. శుక్రవారం విడుదలైన ప్రభుత్వ లెక్కల ప్రకారం ఈసారి జీఎస్టీ వసూళ్లు రూ.1,87,346 కోట్లుగా ఉన్నాయి. నిరుడు అక్టోబర్‌లో రూ.1.72 లక్షల కోట్లే. 8.9 శాతం వృద్ధి కనిపించింది. ఈసారి సెంట్రల్ జీఎస్టీ కలెక్షన్ రూ.33,821 కోట్లుగా ఉంటే.. స్టేట్ జీఎస్టీ రూ.41,864 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ రూ.99,111 కోట్లుగా ఉన్నాయి. సెస్సు రూ.12,550 కోట్లుగా ఉన్నట్టు ప్రభుత్వం తెలిపింది. దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన జీఎస్టీ 10.6 శాతం పెరిగి రూ.1.42 లక్షల కోట్లకు చేరింది. దిగుమతులపై విధించిన పన్ను ద్వారా రూ.45,096 కోట్లు సమకూరింది. గతంతో చూస్తే దాదాపు 4 శాతం పెరిగింది. పండుగల దృష్ట్యా మార్కెట్‌లో పెరిగిన కార్యకలాపాలు, అమ్మకాలు జీఎస్టీ వసూళ్లకు కలిసొచ్చాయి.

# ఆటో అమ్మకాలు అంతంతే



**దేశీయ మార్కెట్‌కు పెద్దగా కలిసిరాని పండుగ సీజన్**

**అక్టోబర్‌లో ఆకట్టుకోని వాహన విక్రయాలు**

న్యూఢిల్లీ: ఆటో రంగ సంస్థలకు ఈసారి పండుగ సీజన్ పెద్దగా కలిసిరాలేదు. దేశీయ మార్కెట్‌లో అమ్మకాలు అంతంతమాత్రంగానే సాగాయి మరి. మార్కెట్ లీడర్ మారుతీ సుజుకీ నిరుడు అక్టోబర్‌తో పోల్చితే ఈ ఏడాది అక్టోబర్‌లో దాదాపు 10వేల యూనిట్ల మేర తక్కువగా విక్రయాలను చేయగలిగింది. చిన్న కార్లలో పాపులర్ మాడైల్లెన ఆల్టో, ఎస్-ప్రెస్సోకు ఆదరణ కరువవడం, కాంపాక్ట్ కార్లైన బాలెనో, సెలీరియో, డిజైర్, స్విఫ్ట్, వాగనార్ తదితర మాడళ్లకూ గిరాకీ తగ్గడం దెబ్బతీసింది. అయితే ఎగుమతులు భారీగా జరిగాయని సంస్థ ప్రకటించింది. ఎగుమతులను కూడా కలుపుకొంటే మునుపెన్నడూ లేనివిధంగా గత నెల 2,06,434 యూనిట్ల సేల్స్ నమోదయ్యాయి. గత ఏడాది ఇదే నెలతో చూస్తే 4 శాతం ఎక్కువ. ఇక హ్యుందాయ్ ఫర్వాలేదనిపించినా.. టాటా మోటర్స్, హోండా కార్స్ అమ్మకాలు నిరాశపర్చాయి. మరోవైపు మహీంద్రా అండ్ మహీంద్రా, టయోటా, ఎంజీ మోటర్ వాహన అమ్మకాలు మాత్రం అదరగొట్టాయి. ద్విచక్ర వాహన విభాగంలో హీరో మోటోకార్ప్ విక్రయాలు 18 శాతం ఎగబాకాయి. అలాగే రాయల్ ఎన్‌ఫీల్డ్ 26 శాతం వృద్ధిని కనబర్చింది. టీవీఎస్ సైతం ఆకట్టుకున్నది.

**ఓలా ఎలక్ట్రిక్‌కు గిరాకీ**

గత నెలలో 41,605 వాహనాలను అమ్మినట్టు విద్యుత్తు ఆధారిత ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ తెలియజేసింది. గతంతో పోల్చితే విక్రయాలు 74 శాతం పెరిగాయని పేర్కొన్నది. ప్రధానంగా ద్వితీయ, తృతీయ శ్రేణి మార్కెట్లలో గిరాకీ పెరిగినట్టు సంస్థ చెప్పింది.

క్రైమ్ మిర్రర్ Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

# కృష్ణ పసిడి పంచ్

## అండర్-19 వరల్డ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్

కొలరాడో (యూఎస్ఏ): భారత యువ బాక్సర్ కృష్ణ వర్మ అండర్ -19 వరల్డ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో పసిడితో మెరిసింది. కొలరాడోలో జరుగుతున్న ఈ టోర్నీ మహిళల 75 కిలోల విభాగంలో పోటీపడ్డ ఔరంగబాద్ అమ్మాయి కృష్ణ.. 5-0తో సిమన్ లెరిక (జర్మనీ)ను మట్టికరిపించి స్వర్ణ పతకాన్ని కొల్లగొట్టింది. ఇదే టోర్నీలో మరో నలుగురు అమ్మాయిలూ వారి విభాగాల్లో రజతాలు నెగ్గారు.చంచల్ చౌదరి (48 కిలోలు), అంజలి కుమారి సింగ్ (57 కిలోలు), విని (60 కిలోలు), ఆకాంక్ష ఫలస్వల్ (70 కిలోలు) ఫైనల్‌లో ఓడి సిల్వర్‌తో సరిపెట్టుకున్నారు పురుషుల 75 కిలోల విభాగంలో రాహుల్ కుందు.. 1-4తో జోసెఫ్ (యూఎస్ఏ) చేతిలో పరాభవం పాలయ్యాడు.





# ఢిల్లీ సారథిగా అయ్యర్?

### ఆసక్తి చూపుతున్న ఫ్రాంచైజీ

ఢిల్లీ: కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)కు పదేండ్ల విరామం తర్వాత ఐపీఎల్ ట్రోఫీని అందించినా రిటెన్షన్ జాబితాలో చోటు కోల్పోయిన ఆ జట్టు మాజీ సారథి త్వరలోనే తన పాత ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆడనున్నాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ధర వద్ద పరస్పర అంగీకారం కుదరకపోవడంతో కేకేఆర్‌ను వీడిన అయ్యర్‌ను మళ్లీ జట్టులోకి తీసుకుని సారథ్య బాధ్యతలు అప్పజెప్పాలని ఢిల్లీ యాజమన్యం భావిస్తున్నట్టు తెలుస్తోంది. రిటెన్షన్ ముగిసిన నేపథ్యంలో ఢిల్లీ వద్ద రూ. 73 కోట్ల నగదు ఉండగా దీనిలో ఎక్కువమొత్తం అయ్యర్‌కే వెచ్చించి మళ్లీ కెప్టెన్సీ పగ్గాలు అప్పజెప్పాలనే భావనలో ఉన్నట్టు సమాచారం.రిషభ్ పంత్‌ను రిటైన్ చేసుకోకపోవడంతో ఢిల్లీకి కెప్టెన్ అవసరమొచ్చింది. కాగా తమకు ట్రోఫీ అందించిన సారథిని పక్కనబెట్టారని వస్తున్న విమర్శలపై కేకేఆర్ సీఈవో వెంకీ మైసూర్ స్పందించాడు. అయ్యర్‌ను తాము తొలి రిటెన్షన్‌గా అనుకున్నప్పటికీ అది సాధ్యపడలేదని, అతడు వేలంలోకి వెళ్లేందుకే ఆసక్తి చూపినట్టు వెంకీ తెలిపాడు. ఇదిలాఉండగా కేఎల్ రాహుల్ కోసం ఆర్సీబీ, ఇషాన్ కిషన్ కోసం లక్నో సూపర్ జెయింట్స్ భారీగా వెచ్చించేందుకు సిద్ధమైనట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.

# టైటాన్స్‌కు మూడో విజయం



హైదరాబాద్, ఆట ప్రతినిధి: ప్రో కబడ్డీ లీగ్‌లో తెలుగు టైటాన్స్ మూడో విజయాన్ని నమోదుచేసింది. శనివారం గచ్చిబౌలి లోని ఇండోర్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో టైటాన్స్ 38-35తో బెంగళూరు బుల్స్‌పై ఉత్కంఠ విజయం సాధించింది.

# ఇక బ్యాటర్లదే భారం

## స్పిన్నర్ల ధాటికి రెండో ఇన్నింగ్స్‌లో కివీస్ కుదేలు



- ప్రస్తుతం 171/9
- 143 పరుగుల ఆధిక్యం
- ఆదుకున్న గిల్, పంత్
- ముంబై టెస్టుపై పట్టు బిగించిన భారత్

ముంబై: స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్ తప్పాలంటే తప్పక గెలవాల్సిన మూడో టెస్టులో భారత్ పట్టు బిగించింది. వాంఖడే వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో కివీస్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 9 వికెట్ల నష్టపోయి 171 పరుగులు చేసింది. తద్వారా ఆ జట్టు 143 పరుగుల కీలక ఆధిక్యం దక్కించుకుంది. భారత స్పిన్ ద్వయం రవీంద్ర జడేజా (4/52), రవిచంద్రన్ అశ్విన్ (3/63) బంతితో మాయ చేశారు. న్యూజిలాండ్ బ్యాటర్లలో విల్ యంగ్ (51) వరుసగా రెండో ఇన్నింగ్స్‌లోనూ అర్ధ సెంచరీతో ఆదుకోగా మిగిలిన బ్యాటర్లు క్రీజులో నిలవలేకపోయారు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 263 పరుగులకు ఆలౌట్ అయింది.శుభ్‌మన్ గిల్ (146 బంతుల్లో 90, 7 ఫోర్లు, 1 సిక్స్), రిషభ్ పంత్ (59 బంతుల్లో 60, 8 ఫోర్లు, 2 సిక్సర్లు), వాషింగ్టన్ సుందర్ (36 బంతుల్లో 38 నాటౌట్, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించారు. రెండోరోజు ఆటలో ఇరుజట్ల బ్యాటర్లు 15 మంది పెవిలియన్ చేరడం గమనార్హం. మూడో రోజు ఆటలో కివీస్‌ను త్వరగా ఆలౌట్ చేయడమే గాక స్పిన్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై భారత బ్యాటర్లు ఏ మేరకు లక్ష్యం దిశగా సాగుతారన్నదానిపై టీమ్‌ఇండియా విజయం ఆధారపడి ఉంది. లక్ష్యం 150 పరుగులే ఉన్నా వాంఖడేలో నాలుగో ఇన్నింగ్స్ ఛేదన అంత సులభమేమీ కాదు. అదీగాక అజాజ్ పటేల్, ఇష్ సోధి, గ్లెన్ ఫిలిప్స్ పెట్టే స్పిన్ పరీక్షకు రోహిత్ సేన ఎలా ఎదురునిలుస్తుందనేది నాలుగో రోజు ఆటలో ఆసక్తికరం!

**స్పిన్నర్ల మాయ**

తొలి ఇన్నింగ్స్‌లో 28 పరుగుల స్వల్ప ఆధిక్యం దక్కించుకున్న భారత్.. రెండో ఇన్నింగ్స్ మొదటి ఓవర్ నుంచే వికెట్ల వేట మొదలుపెట్టింది. ఆకాశ్ దీప్ తొలి ఓవర్ నాలుగో బంతికే కివీస్ సారథి టామ్ లాథమ్ (1)ను ఇన్‌స్వింగర్‌తో క్లీన్‌బౌల్డ్ చేశాడు. టీ విరామం తర్వాత వాషింగ్టన్ సుందర్.. డెవాన్ కాన్వే (22)ను ఔట్ చేసి భారత్‌కు మరో బ్రేక్ ఇచ్చాడు. అశ్విన్ వేసిన మరుసటి ఓవర్లో ముందుకొచ్చి ఆడబోయిన రచిన్ రవీంద్ర (4)ను పంత్ స్టంపౌట్ చేయడంతో కివీస్ 44 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన డారిల్ మిచెల్ (21)తో కలిసి విల్ యంగ్ మరో కీలక ఇన్నింగ్స్ ఆడాడు.ఈ ఇద్దరూ 14 ఓవర్ల పాటు భారత బౌలర్ల సహనాన్ని పరీక్షించారు. నాలుగో వికెట్‌కు 50 పరుగుల భాగస్వామ్యం జోడించిన అనంతరం జడ్డూ 28వ ఓవర్లో మిచెల్ ఇచ్చిన క్యాచ్‌ను మిడాన్ వద్ద అశ్విన్ అద్భుతమైన క్యాచ్ పట్టడంతో ఈ భాగస్వామ్యానికి తెరపడింది. ఆ తర్వాత ఓవర్లో జడ్డూ.. బ్లండెల్ (4)నూ ఔట్ చేసి పర్యాటక జట్టును మరింత కష్టాల్లోకి నెట్టాడు. అతడి స్థా నంలో క్రీజులోకి వచ్చి మూడు సిక్సర్లు బాదిన గ్లెన్ ఫిలిప్స్ (26)ను అశ్విన్ బౌల్డ్ చేశాడు. ఆట ముగిసే సమయానికి అజాజ్ (7 నాటౌట్), ఓరుర్కీ (0 నాటౌట్) క్రీజులో ఉన్నారు.

**గిల్, పంత్ జోరు**

అంతకుముందు ఓవర్ నైట్ స్కోరు 86/4తో రెండో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన భారత్‌ను గిల్, పంత్ ఆదుకున్నారు. ఈ ఇద్దరూ ఐదో వికెట్‌కు 96 పరుగులు జతచేసి భారత్‌ను పటిష్ట స్థితిలో నిలిపారు. గిల్ నెమ్మదిగా ఆడినా పంత్ వన్డే తరహా ఆట ఆడాడు. అజాజ్ వేసిన రెండో రోజు తొలి ఓవర్లోనే పంత్ మూడు ఫోర్లు బాదాడు. 36 బంతుల్లోనే అతడి హాఫ్ సెంచరీ పూర్తయింది. గిల్ కూడా టెస్టులలో 7వ అర్ధ శతకాన్ని పూర్తిచేశాడు. 53 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద పంత్ ఇచ్చిన క్యాచ్‌ను లాంగాఫ్ వద్ద హెన్రీ జారవిడిచినా ఆ అవకాశాన్ని అతడు వినియోగించుకోలేదు. ఇష్ సోధి 38వ ఓవర్లో వికెట్ల ముందు దొరికిపోయాడు. పంత్ ఔట్ అయ్యాక భారత బ్యాటింగ్ ఆర్డర్ మరోసారి కుప్పకూలింది. 83 పరుగుల వ్యవధిలో భారత్ ఆఖరి 6 వికెట్లు కోల్పోయింది. రవీంద్ర జడేజా (14) నిరాశపరచగా 8వ స్థానంలో వచ్చిన సర్ఫరాజ్ డకౌట్ అయ్యాడు.



# సబలెంక శుభారంభం

## డబ్ల్యూటీఏ ఫైనల్స్ టోర్నీ

రియాద్: మహిళల టెన్నిస్ సంఘం (డబ్ల్యూటీఏ) ఫైనల్స్ టోర్నమెంట్‌లో ప్రపంచ నంబర్‌వన్ అరైనా సబలెంక (బెలారస్) శుభారంభం చేసింది. శనివారం జరిగిన తొలి రౌండ్ పోరులో సబలెంక 6-3, 6-4తో చైనా స్టార్, ఏడో సీడ్ జెంగ్ కిన్‌వెన్‌ను వరుససెట్లలో ఓడించింది. రెండు సెట్లలోనూ టాప్‌సీడ్ జోరుకు ఎదురే లేకుండాపోయింది. చైనా ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన సబలెంక గంటా 24 నిమిషాల్లో మ్యాచ్ గెలిచింది. నంబర్‌వన్ ప్లేయర్ 3 ఏస్‌లు సంధించి ఒకే ఒక్క డబుల్ ఫాల్ట్ చేయగా, జెంగ్ కిన్‌వెన్ 4 డబుల్ ఫాల్ట్‌లు చేసింది. 8 ఏస్‌లు సంధించినప్పటికీ టాప్‌సీడ్ జోరుకు చతికిలబడింది. ఓవరాల్‌గా వీళ్లిద్దరు ముఖాముఖిగా తలపడిన ఐదుసార్లు కూడా బెలారస్ స్టారే విజయం సాధించింది. ఈ ఏడాదే నాలుగుసార్లు చైనా ప్రత్యర్థిని ఓడించింది. ఈ సీజన్‌లో ఆస్ట్రేలియా ఓపెన్ ఫైనల్లో కిన్‌వెన్‌ను ఓడించి గ్రాండ్‌స్లామ్ గెలిచిన సబలెంక... యూఎస్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్లో చైనా ప్లేయర్‌కు ఇంటిదారి చూపింది. ఇటీవల సొంతగడ్డ వూహాన్‌లోనూ కిన్‌వెన్‌కు సబలెంక చేతిలో నిరాశే ఎదురైంది. ఈ గ్రూప్‌లోని తర్వాతి రెండు మ్యాచ్‌లలో జాస్మిన్ పావొలిని, ఎలెనా రైబాకినాలపై గెలిస్తే సబలెంక వరల్డ్ నంబర్‌వన్ స్థానానికి ఎలాంటి ఢోకా ఉండదు.

# క్రిష వర్మ పసిడి పంచ్

### అండర్-19 ప్రపంచ బాక్సింగ్

న్యూఢిల్లీ: అండర్-19 ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత యువ బాక్సర్ క్రిష వర్మ పసిడి పతకంతో సత్తా చాటింది. ప్రపంచ బాక్సింగ్ సమాఖ్య ఆధ్వర్యంలో కొలరాడో వేదికగా జరిగిన ఈ టోర్నీలో భారత్‌కు ఒక స్వర్ణంతో పాటు ఐదు రజత పతకాలు దక్కాయి. తొలి సారి నిర్వహించిన ఈ చాంపియన్‌షిప్ మహిళల 75 కేజీల విభాగంలో క్రిష వర్మ విజేతగా నిలిచింది. తుది పోరులో క్రిష 5-0 పాయింట్ల తేడాతో సిమోన్ లెరికా (జర్మనీ)పై గెలుపొందింది. మహిళల విభాగంలో చంచల్ చౌదరీ (48 కేజీలు), అంజలీ కుమారి సింగ్ (57 కేజీలు), విని (60 కేజీలు), ఆకాంక్ష (70 కేజీలు) ఫైనల్స్‌లో ఓడి రజత పతకాలు దక్కించుకోగా... పురుషుల విభాగంలో రాహుల్ కుందు (75 కేజీలు) తుదిపోరులో తడబడి రజతానికి పరిమితమయ్యాడు. మహిళల 48 కేజీల విభాగం ఫైనల్లో చంచల్ చౌధరీ 0-5తో మియా టియా ఆటోన్ (ఇంగ్లండ్) చేతిలో... 70 కేజీల ఈవెంట్‌లో ఆకాంక్ష 1-4తో లిలల్లీ డెకాన్ (ఇంగ్లండ్) చేతిలో ఓడగా... 60 కేజీల విభాగంలో విని 2%-3తో ఎల్లా లాన్స్‌డలె (ఇంగ్లండ్) చేతిలో పరాజయం పాలైంది. పురుషుల 75 కేజీల విభాగంలో రాహుల్ కుందు 1-4తో అవినోంగ్య జోసెఫ్ (అమెరికా) చేతిలో ఓడాడు. శనివారం పోటీల్లో మొత్తం ఆరుగురు భారత బాక్సర్లు పాల్గొనగా అందులో ఒకరు గెలిచి ఐదుగురు ఓటమి పాలయ్యారు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

## ఆశ్చర్యపోయేలా మాజీ ఎంపీ గోరంట్ల వ్యాఖ్యలు

**బాధితుల పేర్లను బయట పెట్టడం అత్యంత బాధాకరం : మహిళా కమిషన్ మాజీ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ**



**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** అత్యాచారానికి గురైన బాధితుల పట్ల మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ వ్యాఖ్యలు అమానవీయంగా ఉన్నాయని మహిళా కమిషన్ మాజీ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. మాధవ్ వ్యాఖ్యలపై విజయవాడ సీపీ రాజశేఖర్ బాబుని శనివారం కలిసి వాసిరెడ్డి పద్మ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ.. అత్యాచార బాధితుల పట్ల గోరంట్ల మాధవ్ చేసిన వ్యాఖ్యలు అందరూ ఆశ్చర్యపోయేలా ఉన్నాయని అన్నారు. ఆ ఘటన జరిగినప్పుడు అత్యాచారాలకు గురైన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. కానీ ఏ మాత్రం అవగాహన లేకుండా అత్యాచారానికి గురైన బాధితుల పేర్లను గోరంట్ల మాధవ్ నిస్సిగ్గుగా బయటకు చెప్పారని మండిపడ్డారు. ఆ ఘటనకు గురైన బాధితుల పేర్లు చెప్పి మాట్లాడటం దుర్మార్గమని ధ్వజమెత్తారు. మహిళల మీద, అత్యాచార బాధితుల పట్ల సోయిలేకుండా ఒక మాజీ ఎంపీ ఈ విధంగా మాట్లాడటం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. ఈ ఘటనకు గురైన బాధితుల పట్ల ఇంత దుర్మార్గంగా మాట్లాడిన గోరంట్ల మాధవ్ మీద చర్యలు తీసుకోవాలని వాసిరెడ్డి పద్మ కోరారు. అలాంటి వారి మీద ఫోక్సో చట్టం కింద చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబుకు ఫిర్యాదు చేశానని తెలిపారు. గోరంట్ల మాధవ్ చేసిన వ్యాఖ్యలను సమర్థిస్తూ వైసీపీకి చెందిన కొన్ని చానల్స్ వార్తలు ప్రసారం చేయడం, ఇప్పటికీ తొలగించకపోవడం చూస్తే.. మహిళల పట్ల వైసీపీకి ఉన్న నిబద్ధత ఏంటో అర్థం అవుతుందని వాసిరెడ్డి పద్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్‌తోజతకట్టడం బాలాసాహెబ్ ఆశయాలకు వ్యతిరేకం

**అందుకే బిజెపితో కలసి ప్రయాణిస్తున్నాం**

**ఉద్ధవ్ తీరుపై మండిపడ్డ ఏక్‌నాథ్ షిండే**

**ముంబయి,(క్రైమ్ మిర్రర్):** మహారాష్ట్రలో ఎన్నికల రాజకీయాలు వేడెక్కాయి. అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈక్రమంలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే, శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రేపై తీవ్ర విమర్శలు చేశారు. 'నేను మహావికాస్ అఘాడి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండేవాణ్ణి. ఆ ప్రభుత్వం బాలాసాహెబ్ ఠాక్రే ఆశయాలకు విరుద్ధంగా పని చేస్తుంది. శివసేన, భాజపాలు సరైన మార్గంలోనే వెళుతున్నాయి. ఉద్ధవ్ ఠాక్రే ఆయన వ్యక్తిగత ప్రయోజనాల కోసమే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నారు. ఇది బాలాసాహెబ్ ఎప్పుడూ కోరుకోలేదు. శివసేన కార్యకర్తలుగా పార్టీ క్రమశిక్షణను అనుసరిస్తూ.. మార్పు అవసరమని గ్రహించాం. అందులోభాగంగానే భాజపాతో పొత్తు పెట్టుకున్నాం. సీఎంగా ప్రజలకు సేవ చేయడం అంటే ఆఫీసులో ఉండి, ఫేస్‌బుక్ లైవ్‌లో ప్రభుత్వాన్ని నడపడం కాదు. ప్రజల మధ్యలో ఉండి పాలన చేయాలని ఉద్ధవ్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ హత్యకు సంబంధించిన నిందితులను వదిలిపెట్టేది లేదని ఏక్‌నాథ్ శిందే పేర్కొన్నారు. 'శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఈ ఘటన చాలా దురదృష్టకరం. ఈ హత్యకు సంబంధించిన పలువురు నిందితులు ఇప్పటికే అరెస్ట్ అయ్యారు. ఇందులో భాగస్వాములైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది' అని తెలిపారు. ఇక, మొత్తం 288 స్థానాలకు ఈనెల 20న మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 23న ఓట్ల లెక్కింపు జరగనుంది.

## అందుకే జగన్, షర్మిల మధ్య ఆస్తుల తగాదాలు

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** ఢిల్లీ: మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కేసుల వ్యవహారం కేంద్రం చేతుల్లోనే ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆరోపించారు. జగన్ అక్రమాస్తుల కేసు 11 ఏళ్లుగా తేలలేదు కాబట్టే ఇప్పుడు ఆస్తుల పంచాయితీ వచ్చిందని నారాయణ ఆరోపించారు. ఢిల్లీ వేదికగా నారాయణ మీడియాతో మాట్లాడారు. జగన్ అక్రమస్తుల కేసును మోదీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని అన్నారు. అప్పుడు అన్నా చెల్లెళ్ల పంచాయితీ కూడా తేలిపోతుందని చెప్పారు. 11 ఏళ్ల నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారని గుర్తుచేశారు. ఆయన కోర్టుకు కూడా వెళ్లడం లేదని విమర్శించారు. మాయల పకిర్ ప్రాణం పక్షిలో ఉన్నట్లుగా జగన్ కేసుల వ్యవహారం బీజేపీ చేతిలో ఉందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కారం చేయకుండా రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. తమిళనాడు, కేరళ, ఢిల్లీ రాష్ట్రాలను లెఫ్ట్ నెంట్ గవర్నర్ల ద్వారా ఇబ్బందులు పెడుతున్నారని ధ్వజమెత్తారు.సమాఖ్య వ్యవస్థను దెబ్బ తీసేలా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఒక దేశం ఒకే ఎన్నిక అనేది దేశనికి మంచిది కాదని అన్నారు. అధికారం కోసం దేశం వినాశనమైనా పరవాలేదని అనేలా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రాంతీయ పార్టీలు బలేపడేకొద్ది జాతీయ పార్టీలు నష్టపోతున్నాయని అన్నారు. సీపీఐ ప్రజా క్షేత్రంలో ఎదురీదుతుందని చెప్పారు. సీపీఐ క్షేత్ర స్థాయిలో బలపడటానికి కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. జార?ండ్‌లో సీపీఐ పార్టీ 9 సీట్లలో సొంతగా పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.

## మూడేళ్ల బాలికపై అత్యాచారం

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** తిరుపతి జిల్లా వడమాలపేటలో మూడేళ్ల బాలికపై అత్యాచారం జరిగింది. వరుసకు మామ అయ్యే యువకుడు బాలికకు చాకెట్లు ఆశచూపి దారుణానికి పాల్పడ్డాడు. నిన్న సాయంత్రం గ్రామంలోని స్కూల్ సమీపంలోకి తీసుకెళ్లి ఆ చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడి ఆమెను చంపివేశాడు. తమ కూతురు కనిపించడం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారణ ప్రారంభించారు. అనుమానితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు శనివారం వెల్లడించారు. క్లూస్‌ను సేకరించి నిందితుడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. బాలిక మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించామని వెల్లడించారు. కేసును ఫాస్ట్ ట్రాక్‌కోర్టులో గాని, ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కాగా ఈ ఘటనపై సీఎం చంద్రబాబు, హోం మంత్రి అనిత స్పందించారు. ఈ సందర్భంగా ఘటనపై వారు విచారం వ్యక్తం చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాలిక కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, చిన్నారి కుటుంబానికి రూ. 10 లక్షలు అందజేయాలని కలెక్టర్‌ను సీఎం ఆదేశించారు.

## నిరాధార ఆరోపణలు ఖండిస్తున్నాం

**కెనాడా మంత్రి వ్యాఖ్యలపై భారత్ అసంతృప్తి**


**విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్**

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్)::** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాపై కెనడా మంత్రి చేసిన వ్యాఖ్యలపై భారత్ అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ వ్యాఖ్యలపై కెనడా హైకమిషన్ ప్రతినిధిని పిలిపించామని విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. కమిటీ ముందు హోంశాఖ మంత్రి షా గురించి కెనడా మంత్రి డేవిడ్ మారిసన్ చేసిన నిరాధారమైన ఆరోపణలను భారత ప్రభుత్వం తీవ్రంగా నిరసిస్తోందన్నారు. భారత్‌ను అప్రతిష్టపాలు చేసేందుకు, ఇతర దేశాలను ప్రభావితం చేసే వ్యూహంలో భాగంగా కెనడా ఉన్నతాధికారులు ఉద్దేశపూర్వకంగానే అంతర్జాతీయ మీడియాకు లీక్ ఇస్తున్నారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతారహిత చర్యలు ద్వైపాక్షిక సంబంధాలపై తీవ్ర పరిణామాలను కలిగిస్తాయని హెచ్చరించారు. ఇటీవల కెనడా ఖలిస్తానీ ఉగ్రవాది హత్యకుట్రలో భారత కేంద్ర మంత్రి అమిత్ షా పేరును ప్రస్తావించింది.

# గుంతలు లేని రోడ్లే మా ధ్యేయం

**గత పాలకుల వల్ల గర్భిణులు రోడ్ల మీదే ప్రసవాలు.. మంచి రోడ్లు నాగరికతకు చిహ్నం**

**సంక్రాంతి వరకు గుంతల రోడ్లు కనిపించొద్దు : సీఎం నారా చంద్రబాబు**



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లే తమ ధ్యేయం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి పరవాడలో గుంతలు పడిన రోడ్లను పూడ్చే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రజలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. గుంతలు లేని రోడ్లకు శనివారం అనకాపల్లి జిల్లాలోని వెన్నెలపాలెంలో శ్రీకారం చుట్టామని తెలిపారు. గుంతల రోడ్లు నరకానికి రహదారులు అని.. రోడ్ల మీద గర్భిణీలు డెలివరీ అయ్యారని.. ఈ పాపం గత పాలకులదే అంటూ మండిపడ్డారు. గుంతల రోడ్ల వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగాయని ఎంతోమంది చనిపోయారని అయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఐదేళ్లలో రహదారుల కోసం కేవలం రూ.1000 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. మంచి రోడ్లు నాగరికతకు చిహ్నమని.. అభివృద్ధికి ఆనవాళ్లు మంచి రహదారులు అని చెప్పుకొచ్చారు. వచ్చే సంక్రాంతికి రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు ఉండాలన్నారు. వర్షం వస్తే గతంలో రోడ్లు స్విమ్మింగ్ పూల్‌ను తలపించే విధంగా ఉన్నాయన్నారు. రౌడీ రాజకీయాలు వద్దని.. అభివృద్ధి రాజకీయాలు కావాలని వెల్లడించారు. "నేను ఎక్కడకు వెళ్ళినా పరదాలు లేవు, చెట్లు కొట్టడం లేదు. మళ్లీ రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయి. మంచి రోడ్లు వస్తాయి" అని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలను, మద్యాన్ని తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చారని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలన్నారు. డబ్బులు ఊరికనే రావు... సంపద సృష్టిస్తే డబ్బులు వస్తాయన్నారు. రూ.860 కోట్లు తో రాష్ట్రంలో మొత్తం గుంతలు పూడుస్తున్నామన్నారు. రాష్ట్రంలో జగన్ విధ్వంసం సృష్టించారన్నారు. గాడి తప్పిన వ్యవస్థలను...గాడిలో పెడతానని తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని రోడ్లు వేస్తామని ఇందుకోసం ఒక పక్కా ప్రణాళిక వేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. సురక్షిత ప్రయాణం కోసమే: మంత్రి నాదెండ్ల మరోవైపు విశాఖపట్నం పూర్ణ మార్కెట్ రామకృష్ణ థియేటర్ వద్ద గుంతల పూడ్చివేత కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జనసేన, టీడీపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గుంతలేని రహదారి కోసం ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారన్నారు. గతంలో రోడ్ల కోసం జనసేన సోషల్ మీడియా క్యాంపెయిన్ చేసిందని గుర్తుచేశారు. వైసీపీ కారణంగా ఈరోజు రోడ్లు గుంతలు పూడ్చుకునే స్థాయికి దిగజారాల్సి వచ్చిందన్నారు. ప్రజల సురక్షితవంతమైన ప్రయాణం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి చెప్పుకొచ్చారు. గుంతల రహిత రాష్ట్రంగా ఏపీ: మంత్రి రామానాయుడు వచ్చే సంక్రాంతి నాటికి రూ.600 కోట్లతో గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. సాక్షి ప్రకటనలకు ఖర్చుపెట్టిన రూ.300 కోట్లు కూడా కనీసం రోడ్లకు జగన్ ఖర్చు పెట్టలేదని విమర్శించారు. గత ఐదు సంవత్సరాల పాలనలో అధ్వాన రోడ్లతో ప్రమాదాలకు గురై ఆసుపత్రి పాలవడం, వాహన మరమ్మతులకు జేబులు గుల్లవడం చూశామన్నారు. జగన్ పాలనలో మ్యాప్‌ను చూసి కాకుండా గుంతల రోడ్లను చూసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గుర్తించే స్థాయికి జగన్ దిగజార్చారంటూ మంత్రి రామానాయుడు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మాడగడ మేఘాల కొండకు అటవీశాఖ బ్రేక్

**అల్లూరి,(క్రైమ్ మిర్రర్):** ఆంధ్రా ఊటీగా పేరుగాంచిన అరకులోయలో మేఘాల కొండ చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అయితే ఇప్పుడు మేఘాల కొండకు అనుకోని కష్టం వచ్చింది. మేఘాల కొండపై అటవీ శాఖ కన్నుపడింది. ఇటీవల దేశవ్యాప్తంగా పర్యాటకపరంగా ఫేమస్ కావడంతో అరకులోయ మండలం మాడగడ మేఘాలకొండకు అటవీశాఖ బ్రేక్ వేసింది. మాడగడ ప్రాంతం తమ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో ఉందని ఇతరులు ప్రవేశించరాదని అటవీశాఖ బోర్డు పెట్టేసింది. మాడగడ కొండకు టూరిస్టుల తాకిడిని దృష్టిలో పెట్టుకొని రూ.16 కోట్లతో డబల్ రోడ్డు నిర్మాణ పనులను ఇటీవలే పాడేరు ఐటీడీఏ మొదలుపెట్టింది, అయితే ఇంతలోనే అడవి శాఖ మాడగడ మేఘాల కొండ ప్రాంతం తనదంటూ బోర్డు పెట్టిన వైనం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రతిరోజు వందల వాహనాలు, వేల జనంతో కిటకిటలాడే మేఘాలకొండ శనివారం ఉదయం వెలవెల పోయిన పరిస్థితి ఏర్పడింది. ఈ హఠాత్పరిణామంతో మేఘాల కొండను ఆధారం చేసుకుని బ్రతుకుతున్న మాడగడ గ్రామస్తులు ఒక్కసారిగా అయోమయానికి గురయ్యారు. ఈ స్థలం రెవెన్యూ శాఖలోనే ఉందని సర్వేనెంబర్ 84, 85, 86 ప్రకారం తమకే చెందుతుందని రెవెన్యూ శాఖ వారు నిన్న (శుక్రవారం) సబ్ కలెక్టర్ హయాంలో సర్వే అనంతరం వెల్లడించారు. అటవీ శాఖ ఈ దుందుడుకు చర్యను మాడగడ గ్రామ సర్పంచ్ జ్యోతి తీవ్రంగా ఖండించారు.

**మేఘాల కొండ అందాలు...**

కాగా.. మేఘాల కొండ అందాలను చూసేందుకు పర్యాటక ప్రేమికులు తరచూ వస్తుంటారు. రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ఎదురు చూసే పర్యాటకులు.. వేకువజామున కొండల మధ్యలో నుంచి వచ్చే పొగమంచును చూసి పరవశించి పోతుంటారు. అరకులోయ మండలం లంతంపాడు సమీపంలో ఉన్న కొండపై నుంచి చూస్తే తెల్లటి మేఘాలు కొండల మధ్యలో నుంచి వెళ్తూ చూపరులను ఆకట్టుకుంటాయి. వేకుజామునే ఈ సుందర దృశ్యాలను చూసేందుకు పర్యాటక ప్రేమికులు తరలివస్తుంటారు. ఇంతటి అందమైన దృశ్యాలకు అటవీ శాఖ బ్రేక్ వేయడంపై పర్యాటకులు కూడా ఆశ్చపోతున్నారు. ఎందుకిలా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా మేఘాల కొండను చూసేందుకు అనుమతించాలని పర్యాటక ప్రేమికులు కోరుతున్నారు.

## ప్రజాస్వామ్యబద్ధంగా ఆలోచించే పార్టీ టీడీపీ

**ఆంధ్రప్రదేశ్ అవతరణ నవంబర్ 1వ తేదీ కాకపోవచ్చు : మంత్రి కొలుసు పార్థసారథి**



**విజయవాడ (క్రైమ్ మిర్రర్):** ప్రజాస్వామ్యబద్ధంగా పాలన ఏలా అందించాలని ఆలోచించే గొప్ప పార్టీ టీడీపీ అని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం నవంబర్ 1వ తేదీన కాకపోవచ్చు అని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. తూర్పు నియోజకవర్గంలో ఇవాళ(శనివారం) సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ... ప్రజాస్వామ్యబద్ధంగా ఆలోచించే ఏకైక పార్టీ తెలుగుదేశం అని ఉద్ఘాటించారు. కుటుంబ సభ్యులకు కాకుండా వేరే సామాజిక వర్గానికి చెందిన వారిని టీడీపీ అధ్యక్ష పదవి కట్టబెట్టిన ఘనత చంద్రబాబుకే దక్కిందని మంత్రి కొలుసు పార్థసారథి కొనియాడారు. బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి పెద్దపీట వేస్తుందని వివరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా తెలుగుదేశం పార్టీ ఆలోచిస్తుంటే... వైసీపీ మాత్రం జీవితకాలం అధ్యక్షుడిని తానేనని విస్తృత స్థాయి సమావేశంలో పెట్టుకున్న వ్యక్తి జగన్ అని విమర్శించారు.

## విషవాయువు లీకే 30 మంది కార్మికులకు అస్వస్థత

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలం గోకర్ణమఠంలో రాయల్ మెరైన్ రొయ్యల ప్రాసెసింగ్ కంపెనీలో విషవాయువు లీకై 30 మంది కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శనివారం ఉదయం కంపెనీలోని పైపులైన్ నుంచి లీకేజీ ఏర్పడి విషవాయువు వెలువడింది. దీంతో అక్కడే పనిచేస్తున్న సుమారు 30 మంది కార్మికులు తీవ్ర అస్వస్థతలోనయ్యారు. కార్మికులకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, కళ్లు మండడం , కళ్లు ఎర్రగా కావడంతో వారిని నిజాంపట్నం , పిట్టవానిపాలెం ప్రభుత్వ ఆస్పత్రులకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం అందించేందుకు బాపట్ల, గుంటూరు ఆస్పత్రికి తరలిస్తున్నారు. ఒక ప్రాంతంలో మాత్రమే విషవాయువు లీకైందని అగ్నిమాపక సిబ్బంది ప్రాథమిక అంచనాకు వచ్చారు.

## జమ్ము కశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదులు ఏరివేత

**ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఆర్మీ**



**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత కొనసాగుతోంది. తాజాగా అనంత్‌నాగ్ జిల్లాలో శనివారం ఉదయం ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ఈ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న సమాచారంతో హల్కన్ గలి ప్రాంతంలో భద్రతా బలగాలు, స్థానిక పోలీసులు సంయుక్త ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో ఉగ్రవాదులకు భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. కాగా, కశ్మీర్ లోయలో శుక్రవారం ఉత్తరప్రదేశ్‌కు చెందిన వలస కార్మికులపై ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన చేసిన విషయం తెలిసిందే. ఈ కాల్పుల ఘటనలో ఇద్దరు కార్మికులు చనిపోగా.. ఇద్దరు గాయపడ్డారు. గాయపడిన వారిని శ్రీనగర్‌లోని జేవీసీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో అప్రమత్తమైన భద్రతా బలగాలు కశ్మీర్ లోయలో ఉగ్రవాదుల కోసం తీవ్రంగా గాలింపు చేపడుతున్నారు.



## ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో తారక్.. నవంబర్‌లో యాక్షన్ షురూ

'దేవర' విజయంతో మంచి జోష్‌మీద ఉన్నారు తారక్. ఈ ఊపులోనే బాలీవుడ్ 'వార్ 2'ను కూడా చకచకా కానిచ్చేస్తున్నారు. ఈ సినిమాలో ఆయన నెగిటివ్ షేడ్స్ ఉన్న స్పైగా కనిపించనున్నట్టు బీటౌన్ సమాచారం. ఇదిలావుంటే.. ఈ సినిమా తర్వాత ప్రశాంత్‌నీల్ సినిమాను పట్టాలెక్కించనున్నారు తారక్. రీసెంట్‌గా హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోలో గప్‌చుప్‌గా ఈ సినిమా పూజాకార్యక్రమాలు జరిగాయి. లిమిటెడ్ పీపుల్ మాత్రమే ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తాజా అప్‌డేట్ ప్రకారం నవంబర్ చివర్లో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానున్నట్టు తెలుస్తున్నది. అందుకు తగ్గ ఏర్పాట్లలో ప్రశాంత్‌నీల్ బిజీగా ఉన్నారట. కానీ తారక్ మాత్రం సంక్రాంతి తర్వాత ఈ షూటింగ్‌లో పాల్గొంటారని సమాచారం. 'వార్ 2'ని ముగించి, ప్రశాంత్‌నీల్ సినిమాకు సంబంధించిన లుక్‌లోకి మారడానికి ఈ మధ్య సమయాన్ని కేటాయించనున్నారు ఎన్టీఆర్. 2026 జనవరి 9న, సంక్రాంతి కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు ప్రశాంత్‌నీల్ ఇప్పటికే ప్రకటించారు.

## నా పేరు వెనుక చాలా కథ ఉందంటున్న మమిత



'ప్రేమలు' సినిమాతో యువతరం అంతా మమిత ప్రేమలో పడిపోయారు. ఇన్‌స్టాలో ఆమె రీల్స్‌కి ఉన్న ఫాలోయింగ్ మామూలుగా లేదు. సోషల్ మీడియా సంచలనంగా మారింది మమిత. ప్రస్తుతం మలయాళంతోపాటు తమిళంలో కూడా సినిమాలు చేస్తున్నది మమిత. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో తన పేరుకు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. 'నిజానికి నా పేరు నమిత. మమిత కాదు. నేను పుట్టినప్పుడు హాస్పిటల్ సిబ్బంది బర్త్ సర్టిఫికెట్‌లో నా పేరును మమితగా నమోదు చేశారు. నేను స్కూల్‌లో చేరేటప్పుడు ఈ పొరపాటు వెలుగుచూసింది. ఇంట్లో అందరూ షాక్. ఇక చేసేది లేక మమితగానే స్కూల్లో జాయిన్ అయ్యాను. మమిత అంటే మిఠాయి అని అర్థం.' అంటూ చెప్పుకొచ్చింది మమిత. ఇంకా చెబుతూ 'ప్రేమలు' నా తొలి సినిమా అని అందరూ అనుకుంటున్నారు. నిజానికి అది నా పదహారో సినిమా. మలయాళంలో ఇప్పటికే చాలా సినిమాలు చేశాను.' అని అందంగా నవ్వేసింది మమిత.



## హనుమాన్ పాత్రధారి రిషబ్‌శెట్టి

ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన 'హనుమాన్' చిత్రం పాన్ ఇండియా స్థాయిలో అద్భుత విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సీక్వెల్‌గా 'జై హనుమాన్' చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రం త్వరలో సెట్స్‌మీదకు వెళ్లనుంది. ఈ సినిమాలో హనుమాన్ పాత్రను ఓ అగ్ర హీరో పోషిస్తారని దర్శకుడు ప్రశాంత్‌వర్మ ఇదివరకే వెల్లడించారు. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మరింతగా అంచనాలు పెరిగాయి. హనుమాన్ పాత్రను పోషించే అవకాశం 'కాంతార' ఫేమ్ రిషబ్‌శెట్టిని వరించింది. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం హనుమాన్ పాత్రలో రిషబ్‌శెట్టి ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఇందులో ఆయన రాముడి విగ్రహాన్ని భక్తిపూర్వకంగా పట్టుకొని కనిపిస్తున్నారు. శ్రీరాముడికి హనుమంతుడు ఇచ్చిన మాటేమిటి అనే అంశం చుట్టూ సీక్వెల్ కథ నడుస్తుందని చెబుతున్నారు. 'హనుమాన్' చిత్రంలో హనుమంతు అనే పాత్రలో కనిపించిన హీరో తేజ సజ్జా..సీక్వెల్‌లోనూ అదే పాత్రను పోషిస్తున్నారు. 'ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్'లో భాగంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. 'జై హనుమాన్' భక్తి, విధేయతలతో కూడిన ఎపిక్ చిత్రమని, ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతినందిస్తుందని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు.

## వేసవిలో 'మాస్ జాతర'

రవితేజ 75వ చిత్రానికి 'మాస్ జాతర' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. మే 9న ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం టైటిల్‌ను ప్రకటించడంతో పాటు ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఇందులో జాతర సందడి నడుమ తుపాకీ పట్టుకొని నడిచి వస్తున్నారు రవితేజ. టైటిల్‌కు తగినట్లుగానే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నామని, వినోదానికి పెద్దపీట వేశామని దర్శకుడు తెలిపారు. అభిమానులకు విందుభోజనంగా ఈ సినిమా ఉంటుందని, రవితేజ అభిమానులు కోరుకునే అన్ని అంశాలుంటాయని చిత్రబృందం తెలిపింది. శ్రీలీల కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్నందిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు.



## నిర్మాతగా రెండో చిత్రం

అగ్ర కథానాయిక సమంత ట్రాలాల పేరుతో ప్రొడక్షన్ హౌజ్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. 'మా ఇంటి బంగారం' పేరుతో తొలి చిత్రాన్ని తెరకెక్కిస్తున్నది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్‌లో ఉండగానే మరో సినిమాను మొదలుపెట్టింది. 'సినిమాబండి' ఫేమ్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సమంత కథానాయికగా నటించనుంది. పూర్తి వినోదాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ఇప్పటికే రెండు వారాల పాటు షూటింగ్ జరిగిందని, తదుపరి షెడ్యూల్‌ను వైజాగ్‌లో ప్లాన్ చేస్తున్నారని సమాచారం. సమంత ప్రధాన పాత్రలో నటించిన 'సిటాడెల్-హనీ బన్నీ' సిరీస్ నవంబర్ 7నుంచి అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్‌కు సిద్ధమవుతున్నది

## రెండు రోజుల షూట్ తర్వాత.. తల్లిదండ్రుల ముందే అలా: విద్యా బాలన్



బాలీవుడ్ భామ విద్యా బాలన్ తాజాగా భూల్ భూలయ్యా-3 సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో విద్యా బాలన్ మూవీ ప్రమోషన్స్‌తో బిజీగా ఉంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన బాలీవుడ్ నటి కోలీవుడ్‌లో తనకెదురైన చేదు అనుభవాన్ని గుర్తు చేసుకుంది. ఆ సంఘటనతో దాదాపు ఆరు నెలల పాటు అద్దంలో కూడా తన మొహాన్ని చూసుకోలేదని చెప్పింది. ఓ నిర్మాత తన నటన, డ్యాన్స్‌ను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన విషయాన్ని వెల్లడించింది. అంతేకాకుండా తనకు చెప్పకుండానే సినిమా నుంచి తొలగించాడని పేర్కొంది. విద్యా బాలన్ మాట్లాడుతూ.. 'నేను ఒక తమిళ చిత్రంలో చేశా. ఆ సినిమాలో రెండు రోజులు షూట్ పూర్తి చేశా. కానీ ఏమైందో తెలియదు.. నా ప్లేస్‌ను మరొకరితో భర్తీ చేశారు. ఈ విషయంపై చెన్నైలో నిర్మాతతో మాట్లాడేందుకు తల్లిదండ్రులతో కలిసి వెళ్లా. అతను సినిమాలోని కొన్ని క్లిప్‌లను మాకు చూపించి అవమానకరంగా మాట్లాడారు. మీ కూతురు ఏ యాంగిల్‌లో చూసినా హీరోయిన్‌గా కనిపిస్తోందా? అంటూ అవమానించాడు. తనకు నటించడం, డ్యాన్స్ చేయడం రాదని మొహంపైనే చెప్పాడని' ఆ చేదు ఘటనను గుర్తు చేసుకుంది.ఆయన మాటలతో చాలా బాధపడ్డానని విద్యాబాలన్ తెలిపింది. దాదాపు ఆరు నెలలు నా మొహం అద్దంలో కూడా చూసుకోలేదని వెల్లడించింది. ఆ సంఘటన నా జీవితంలో ఎప్పటికీ మరచిపోలేనని పేర్కొంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.